ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 21, అక్టోబర్ 2024 | 16 పేజీలు



## రైతుబంధు పేరుతో రూ.25వేలకోట్లు దుర్వినియోగం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

16వ పేజీలో...





# కంచే.. చేను మేస్తే..

### తోగ్గూడెం క్వారీల వెనుక ప్రభుత్వ అధికారులు, రాజకీయ పెద్దల హస్తం.?

పాల్వంచ, ప్రభాతవార్త:
"ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు... కంచే చేను మేస్తే.." అన్న సామెతలను ప్రభుత్వ అధికారులు నిజం చేస్తున్నారు. చేనుకు రక్షణగా ఉంటుందని ఏర్పాటు చేసిన కంచెనే ఆ చేను మొత్తం మేసేస్తే అసలు ఎవరు కనిపెట్టలేరు కదా... అన్నట్లు ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టడానికి బయటి దొంగలు ఎవరు రానక్కర్లేదు... ఎందుకంటే ప్రభుత్వ అధికారులే ఖజానాను కొల్లగొడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వారు మాఫియాతో జతకట్టి తమ కమీషన్లకు కక్కుర్తి పడి విచ్చలవిడిగా అనధికారిక అనుమతులు ఇస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. దీనికి తోడు అధికార పక్షం వారు కూడా అండదండలు పుష్కలంగా ఉండటంతో ఇక వారికి అడ్డూ అదుపు లేకుండా తవ్వుకుంటున్నారు., తోగ్గూడెం క్వారీలో జరుగుతున్న అవినీతి, అక్రమాల చిట్టా తవ్విన కొలది బయటపడుతోంది. ఒకవేళ క్వారీలను శాఖ అధికారులు ముడుపులు తీసుకొని అనధికార అనుమతులు ఇచ్చి నడిపిస్తే మరోశాఖ అధికారులు ఖచ్చితంగా అడ్డుకుంటారు. లేదా అడ్డుకట్ట వేస్తారు. అనుమతులు లేకుండా కంకర తరలిస్తే జరిమానాలు విధిస్తారు.

2వ పేజీలో...

- ఏజెన్సీ చట్టాలు తుంగలో తొక్కుతున్న మైనింగ్ మాఫియా...
- అధికారుల పర్యవేక్షణ లేకుండానే బ్లాస్టింగ్‌లు
- గత ఇరవై ఏళ్లలో వెయ్యి కోట్ల కుంభకోణం.?
- నో పర్మీషన్... అయినా ఎలా తవ్వుకుంటున్నారు.?
- రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ శాఖలు ఏం చేస్తున్నాయి.?
- ఏ ప్రభుత్వం వచ్చినా మైనింగ్ మాఫీయాకు దాసోహం
- పర్యావరణం దెబ్బతింటున్నా లెక్కచేయని మాఫియా
- తవ్వినకొలది బయటికి కొస్తున్న 'తోగ్గూడెం' నిజాలు..

## ఖాకీ ముసుగులో.. దౌర్జన్యం

చింతకాని అక్టోబర్ 20, ప్రభాతవార్త :
ఖాకీ ముసుగులో అధికారులను సైతం బెదిరించి నా సొంత భూమిలో నుంచి ఆయనకు రహదారి పైప్ లైన్లు వేయాలని లేని పక్షంలో నన్ను చంపుతానని బెదిరిస్తూ తన అనుచరులతో కలిసి నాపై దాడిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని... అంతేకాకుండా నేను నా భూమిలో వేసుకుంటున్న ఫెన్సింగ్ రాళ్లను సైతం రిటైర్డ్ ఏఎస్ఐ కనపర్తి వెంకటేశ్వర్లు తన అనుచరులతో వచ్చి రాళ్లను

2వ పేజీలో...

- రిటైర్డ్ ఏఎస్ఐ నిర్వాకం
- నా పట్టా భూమిలో తనకు పైపులైన్ వేయాలంటూ బెదిరింపులు
- నా భూమిలో నేను ఫెన్సింగ్ వేసుకుంటుంటే రాళ్లు పీకేస్తున్న పరిస్థితి
- ఏ అధికారికి మొర పెట్టినా పట్టించుకోని వైనం
- న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం
- ఆవేదనలో రైతు గోవిందరావు...





2వ పేజీలో...

- పథకం అమలు ఆరంభ సూరత్వం కాకూడదు
- ఇండ్ల మంజూరుపై మంత్రి పొంగులేటి ప్రత్యేక దృష్టి

## ఇందిరమ్మ ఇండ్లపై.. పేదల ఆశలు

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: ఇందిరమ్మ ఇండ్ల పథకం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఎనలేని ఖ్యాతిని మిగిల్చింది. ఆయన అమలు చేసిన అనేక సంక్షేమ పథకాల్లో ఇండ్ల పథకం ప్రజల గుండెల్లో నిలిచిపోయింది. కేసిఆర్ సంక్షేమ పథకాల్లో గూడు లేని పేదోడని అత్యంత నిరాశపరిచిన పథకం డబుల్ బెడ్ రూమ్... ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్ల పథకం ముందుకొచ్చింది. ఇందిరమ్మ ఇండ్ల కోసం పేదలు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ సర్కారు ఇందిరమ్మ పేరుతో మళ్లీ ఇండ్లు నిర్మిస్తామని పథకాన్ని ప్రారంభిస్తుండడంతో పేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.

## 22న దిశ సమావేశం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



16వ పేజీలో...

## మధిరలో గాడి తప్పుతున్న 'యువత'

- మద్యం మత్తులో వీరంగాలు,దాడులు
- గ్రూపులుగా మారిరోడ్లపై వీరంగాలు చేస్తున్న వైనం

9వ పేజీలో...

# కంచే.. చేను మేస్తే...

(మొదటి పేజీ తరువాయి..)

లేదా లారీలను సీజ్ చేస్తారు. ఇక్కడ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్న విషయం ఏంటంటే... మైనింగ్ మాఫియాకు ప్రధానంగా రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ అధికారులు అనుమతులు ఇవ్వాలి. వారి పర్యవేక్షణలో మైనింగ్ నిర్వహించాలి. అయితే ఇందులో ఉన్న అన్ని శాఖల వారు కూడా ముడుపులు తీసుకోవడం వల్లనే ఏ ఒక్క శాఖ కూడా అడ్డు చెప్పడం లేదు. తోగ్గూడెం క్వారీలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి అంటూ స్థానికులతో పాటు జిల్లా ప్రజలు మొరపెట్టుకున్నా కానీ అధికారులకు ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముడుపులు తీసుకుంటూ వారే బార్డర్ దాటిస్తుంటే ఇక అడ్డు చెప్పే వారెవరు అంటూ ప్రజలు వాపోతున్నారు. కంచే చేను మేస్తే ఇక ఎవరు పట్టించుకుంటారా అంటూ నిలదీస్తున్నారు. లారీలకు లారీలు చెక్‌పోస్టులు దాటుంటే ఒక్కదానికి కూడా సరైన వే బిల్లులు, ఎలాంటి అనుమతులు లేకపోయినా అధికారులు ఎందుకు రైట్‌రైట్... అంటూ పంపిస్తున్నారంటూ పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

– దర్జాగా చెక్‌పోస్టులు దాటుతున్న లారీలు...

తోగ్గూడెం క్వారీల నుంచి వచ్చే కంకర లారీల ద్వారా బార్డర్ దాటుతోంది. దర్జాగా చెక్‌పోస్టులు దాటుతున్నా కానీ అడ్డు చెప్పే వారు లేరు. తోగ్గూడెం క్వారీల నుంచి వచ్చే లారీలు ఏంటో, అవి ఎటు వైపు వెళ్తున్నాయో మొత్తం సమాచారం చెక్‌పోస్టుల్లో విధులు నిర్వహించే అధికారుల వద్ద ఉంటుంది. అందుకే ఆ లారీలు వచ్చినప్పుడు వారే దగ్గరుండి మరీ పంపించేస్తున్నారు. అసలు నామ మాత్రానికైనా కూడా లారీలను ఎలాంటి తనిఖీలు చేయకుండా, అన్ని పత్రాలు ఉన్నాయా లేవా అని కూడా చూడకుండానే రై..రైట్ అంటూ తోలేస్తున్నారు. అడ్డుచెప్పే వారే మౌనంగా ఉంటే ఇక వారికి అడ్డూఅదుపు ఎలా ఉంటుందని పలువురు వాపోతున్నారు. అయితే తోగ్గూడెం క్వారీల వెనుక ఒకరిద్దరు కాదు ప్రభుత్వ అధికారులు, పెద్దలకు తెలిసే ఇదంతా జరుగుతోందని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీ నాయకులకు అంతా తెలుసు కానీ ఎవరూ నోరు మెదపరు, వారి అండదండలతోనే సాఫీగా ఈ దందా జరుగుతోందని ప్రజలు చెప్పుకుంటున్నారు. అయితే క్వారీల విషయంలో మాత్రం అందరూ దోచుకొని పంచుకుంటున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. యథేచ్ఛగా చెక్‌పోస్టు మీదుగా తరలి పోతున్నా కానీ సరైన వే బిల్లులు, అనుమతులు లేకుండా ఎలా యాక్సెప్ట్ చేస్తున్నారంటూ పలువురు అధికారులను నిలదీస్తున్నారు.

– రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ శాఖలు ఏం చేస్తున్నాయి.?

తోగ్గూడెం క్వారీలను నిత్యం రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ శాఖలు పర్యవేక్షించాల్సి ఉంది. వారి పర్యవేక్షణలోనే బ్లాస్టింగ్ చేయాలి. బ్లాస్టింగ్ చేసే సమయంలో రెవెన్యూ, పోలీస్, ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు ఏ సమయంలో బ్లాస్టింగ్ చేస్తారో వారికి చెప్పాలి. వారి సమక్షంలోనే బ్లాస్టింగ్ చేయాలి. చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో కూడా బ్లాస్టింగ్‌కు ఎన్‌వోసీ ఉండాలి. గ్రామసభల ద్వారా తీర్మానం చేయాలి. ప్రజాభిప్రాయం కూడా తీసుకోవాలి. ఇవన్నీ చేయాలంటే అనుమతులు ఉండాలి.. అసలు అనుమతులు లేకుండా క్వారీలను నిర్వహిస్తుంటే అధికారులు ఎందుకు అడ్డు చెప్పడం లేదంటూ అధికారులు తీరును దుయ్యబడుతున్నారు. కానీ తోగ్గూడెం క్వారీల నిర్వహణలో ఇలాంటి నిబంధనలు ఏమీ పాటించడం లేదని తెలుస్తోంది. బ్లాస్టింగ్ చేసిన తర్వాత క్వారీలను ఇసుకతో ఫిల్లింగ్ చేయాలి. ఎన్ని మీటర్లు డయా తవ్వారో ఆ లోతు వరకు ఇసుకతో ఫిల్లింగ్ చేయాలి. ఆ సమయంలో ఫోటో గ్రఫీ, వీడియో గ్రఫీ తీసి అధికారులకు చూపించాలి. అయితే అవేమీ తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అసలు ఈ శాఖల అధికారులు ఏం చేస్తున్నాయని ఏం చేస్తున్నారు. విచ్చలవిడిగా బ్లాస్టింగ్ చేస్తుంటే దానికి పోలీసులు ఎలా ఊరుకుంటున్నారు. తన పరిధిలోకి బ్లాస్టింగ్ వస్తుంది కదా, బ్లాస్టింగ్‌కు ఎలా అనుమతులు ఇస్తున్నారని ప్రజలు ప్రశ్నించారు. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న తోగ్గూడెం క్వారీలకు పీసా చట్టం వర్తించదా, ఐటీడీఏ పీవో ఎలా ఊరుకుంటున్నారని, 1/70 యాక్టు పరిధిలో ఉంటే నిబంధనలను తుంగలో తొక్కుతుంటే పీవో పట్టించుకోవాలని కోరుకుంటున్నారు, రెవెన్యూ నిద్ర పోతుందా... మైనింగ్ శాఖ ఏం చేస్తుంది.? అంటూ ప్రజలు నిలదీస్తున్నారు.

– తవ్వినకొలది బయటికి కొస్తున్న 'తోగ్గూడెం' నిజాలు..

పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలంలో ఉన్న తోగ్గూడెం మైనింగ్ మాఫియాకు ఏజెన్సీ చట్టాలు వర్తించవా అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ నిలదీస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండానే బ్లాస్టింగ్‌లు ఎలా చేస్తారని, కంకర కోసం రాయి బ్లాస్టింగ్ చేసిన క్రమంలో ఏర్పడ్డ పెద్ద పెద్ద గోతుల్లో ఇసుకతో పూడ్చాల్సి ఉండగా పూడ్చకుండా ఉన్న మట్టిని సైతం అమ్ముకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏక కాలంలో మైనింగ్, పోలీస్, ఫారెస్టు, రెవెన్యూ శాఖలను మైనింగ్ మాఫియా శాసిస్తోందని,ఏ ప్రభుత్వం వచ్చినా మైనింగ్ మాఫియాకు దాసోహం అవుతోందని, గత ఇరవై సంవత్సరాల్లో రూ. వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందని పలువురు చెప్పున్నారు., పర్యావరణం దెబ్బతింటున్నా మాఫియా లెక్కచేయకుండా తవ్వకుంటున్నారని, తోగ్గూడెం క్వారీల చుట్టూ ఉన్న పంట పొలాలు, పంటలు దెబ్బతిన్నా అధికార యంత్రాంగం మొత్తం చలించడం లేదని, తోగ్గూడెం పంచాయతీలో ఉన్న పేదల ఇళ్లకు బీటలు బారినా పట్టించుకునే నాథుడేలేడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తోగ్గూడెం క్వారీలపై దృష్టి సారించాలని, ప్రజల ఖజానాను కాపాడాలని కోరుతున్నారు.

# ఖాకీ ముసుగులో దౌర్జన్యం

(మొదటి పేజీ తరువాయి..)

పీకేసి మాపై దాడి చేయడం జరుగుతుందని ఇలా కొన్ని సంవత్సరాల నుంచి నన్ను వేధిస్తున్నాడని ఇలా వేదించడమే కాకుండా చంపుతానని బెదిరిస్తున్నాడని ఏ అధికారికి చెప్పినా గాని కనీసం పట్టించుకోవడం లేదని ఇకనైనా న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమంటూ ఓ రైతు రోదిస్తున్న పరిస్థితి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన కనపర్తి గోవిందరావుకు అనంతసాగర్ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 272లో ఐదు ఎకరాల భూమి ఉన్నది. ఇట్టి భూమిని గత 50 సంవత్సరాల నుంచి గోవిందరావు తన ఆధీనంలో ఉంచుకొని అనుభవిస్తూ సేద్యం చేసుకుంటూ కుటుంబ జీవనాన్ని పోషించుకుంటున్నాడు ఇట్టి చేనుకు చుట్టూ సరిహద్దు రాళ్లు ఆనాడే వేశారు సరిహద్దు రాళ్ల పక్కన తన భూమిలోనే ఫెన్సింగ్ రాళ్ల వేసుకుంటుంటే రిటైర్డ్ ఏఎస్ఐ కనపర్తి వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నారని ఆయన తెలిపారు.

గోవిందరావు పక్కన ఉన్నటువంటి రిటైర్డ్ ఏఎస్ఐకు గోవిందరావుకి సంబంధించిన



భూమిపై భాగంలో ఉన్న రిటైర్డ్ ఏఎస్ఐ అతని భూమి కోసం అతను భూమిలోకి వెళ్లేందుకు గోవిందరావు చేను మధ్యలో నుంచి రహదారిని అంతేకాకుండా గోవిందరావు దిగువ భాగాన ఉన్నా రిటైర్డ్ ఏఎస్ఐ చేలో బావి నుంచి వాటర్ సరఫరా చేసేందుకు పైప్‌లైన్ వేసుకుంటున్నానని నాపై దాడికి దిగుతున్నాడనీ ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు అంతేకాకుండా నా సొంత భూమిలో పెన్సింగ్ రాళ్లు వేసుకుంటుంటే తన అనుచరులు కుటుంబ సభ్యులను తీసుకొచ్చి ఆ రాళ్లను పీకించటమే కాకుండా మాపై దాడి చేయడం చేస్తున్నాడని ఆయనఅన్నారు. వాస్తవానికి రిటైర్డ్ ఏఎస్ఐ కనపర్తి వెంకటేశ్వర్లు భూమిలోకి పోవటానికి గోవిందరావు చేను పక్కనుంచి దారి ఉందని అదేవిధంగా పై



భాగంలో ఉన్న తన పొలానికి కూడా బోర్ బావి నుంచి వాటర్ సరఫరా అవుతున్నాయని అయినా గాని రిటైర్డ్ ఏఎస్ఐ తనపై కక్ష సాధింపు చర్యలుగా తీసుకొని నా సొంత భూమిలో నుంచి రహదారి, పైపులైన్లు వేయాలని దౌర్జన్యానికి పూనుకుంటున్నాడని ఆయన తెలిపారు ఇట్టి విషయంపై ఏ అధికారికి చెప్పినా ఫలితం లేకుండా పోయిందని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని నాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకొని చచ్చిపోతానని గోవిందరావు అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ రైతు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై పేదల ఆశలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ మొదలు పెట్టింది. రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నెలాఖరుకల్లా లబ్ధిదారుల ఎంపిక జరగాలంటూ ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఈ అంశంపై సమీక్ష సమావేశాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 నుంచి 4వేల వరకు తొలి దఫాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఆయా సమావేశాల్లో ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. అయితే గత ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రకటించిన డబుల్‌బెడ్ రూమ్ పథకం పేదవాడికి అందని ద్రాక్షగా మిగిలిపోయిందని చెప్పవచ్చు. పట్టణ ప్రాంతాల్లో కొంత మేరకు డబల్‌బెడ్‌రూమ్ నిర్మాణాలు జరిగినప్పటికి గ్రామీణ ప్రాంతంలో వాటి నిర్మాణాలు వేళ్ల మీద లెక్కపెట్టె సంఖ్యలో కూడా లేవు. ఆయా డబల్‌బెడ్‌రూమ్ నిర్మాణాలు కూడా నాసిరకంగా ఉన్నాయని విమర్శ ఉంది. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల్లో ప్రజలను అత్యంత నిరాశకు గురిచేసిన పథకం డబల్‌బెడ్‌రూమ్ పథకమేనని అది టీఆర్ఎస్ సర్కారుకి అపకీర్తిని తెచ్చిపెట్టిందనీ కొంతమంది వాదించేవారు ఉన్నారు.

– ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆరంభ సూరత్వం కాకూడదు –

ఇందిరమ్మ ఇండ్ల పథకం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ మాదిరిగా పట్టుదలతో పటిష్టంగా అమలు చేయాలని, అలా కాకుండా ఆరంభ సూరత్వాన్ని ప్రదర్శించి ఆ తరువాత కేసీఆర్ ప్రకటించిన దళితులకు మూడెకరాల భూమి పథకం మాదిరిగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అబాసుపాలు కాక తప్పదని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలిదశలో 35వేల నుంచి 40వేల వరకు మంజూరి చేసి పేదవాళ్లకు నీడ కల్పించాల్సి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కూడా ఒకరకంగా వేగంగానే ప్రారంభించినట్లు చెప్పవచ్చు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షలాది మంది గూడు లేని పేదవాళ్ల తమకు డబల్‌బెడ్‌రూమ్ ఇల్లు వస్తుందని ఎంతో ఆశించారు. కానీ చివరకు ఎంతో నిరాశకు గురయ్యారు. ప్రజలకు ఆశలు కల్పించి వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలమైనప్పుడు ప్రజల నుంచి వ్యతిరేకతను చవిచూడ తప్పదనే విషయం వేరే చెప్పనక్కర్లేదు.

## అనాజిపురం చెరువులోకి గోదావరి నీళ్లు తెప్పించాలి -సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

అనాజిపురం చెరువులోకి గోదావరి నీళ్లను తెచ్చి రైతాంగానికి, సాగు, త్రాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సీపీఎం 11వ గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. ఆనాడు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అనాజిపురం పరిధిలోని గ్రామాలకు సాగునీరు లేక ఎడారిగా మారితే ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని బునదిగాని కాలువ కోసం పోరాడి సాధించామని, నేడు పాలకుల తప్పిదాల వల్ల మూసి నీరు వదలడంతో కాలకూట విషముగా మారి ప్రజల బతుకులు ఆగమవుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మూసీ మురికి నీరుతో పండిన పంటలు విషమయంగా మారి ప్రజలు అనారోగ్యాలకు గురై అనేక అవస్తలు ఎదుర్కొంటున్నారని శాస్త్రవేత్తలు సైతం అంగీకరించారని, ప్రత్యామ్నాయంగా అనాజిపురం చెరువులోకి గోదావరి జలాలు అందించటానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి ఈ ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని, వీటి సాధన కోసం ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సీనియర్ నాయకులు ఏదునూరి మల్లేశం, మండల పార్టీ కార్యదర్శి దయ్యాల నర్సింహ, మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ పాల్గొని మాట్లాడగా ఇంకా గ్రామ శాఖ కార్యదర్శి అబ్బుల్లాపురం వెంకటేష్, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, కొండపురం యాదగిరి, కడారి కృష్ణ, ఎండి.షాబుద్దీన్, బొల్లెపల్లి స్వామి, వెంకటస్వామి, మొగిలిపాక సుధాకర్, ఎండి.ముస్తఫా, ఎండి.అఫ్జల్, రఫీక్, ఏదునూరు జమ్మయ్య, పోషాలు, గంగనబోయిన పాండు, గంగనబోయిన రాజు, విక్షపతి, కృష్ణ పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్‌ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల కోసం పోరాడిన మహా మేధావి సాయిబాబా

### ఆయన మరణం పౌర హక్కుల ఉద్యమానికి తీరని లోటు



**సత్తుపల్లి, అక్టోబర్ 20, (ప్రభాతవార్త):** సమాజిక కార్యకర్త, ప్రశ్నించే గొంతుక ప్రముఖ కవి, రచయిత, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా మృతి పౌర హక్కులు ఉద్యమానికి తీరనిలోటని సత్తుపల్లి డివిజన్ ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం విశ్వశాంతి విద్యాలయంలో సాయిబాబా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు హాజరై ప్రొఫెసర్సాయిబాబా చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు, విశ్రాంతి ఉద్యోగుల బాధ్యులు ఆర్వి కుమార్, ఎల్ఎస్. రెడ్డిలు మాట్లాడుతూ పౌర హక్కుల సంఘం నేతగా 90 శాతం అంగ వైకల్యంతో విద్యార్థులు, ఆదివాసీలు, కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా మేధావి ప్రొఫెసర్ సాయిబాబా అని వారు అన్నారు. ఆయను అక్రమ కేసుల్లో ఇరికించి జైలులో పెట్టి ఎవరిని కలవనీయకుండా ఒక చీకటి గదిలో బందించారని అన్నారు. అనారోగ్యానికి గురైన ఆయనకు వైద్యం కూడా అందించకుండా అవమానవీయమైన చర్యలకు కేంద్రం పూనుకుందని వారు పేర్కొన్నారు. జైలులో ఎంత దారుణమైన జీవితాన్ని గడుపుతూ కన్నీరు మున్నీరు అవుతూ మీడియాతో చెప్పడం జరిగిందని వారు అన్నారు. జైలులో ఉన్నప్పుడు వచ్చిన అనారోగ్యమే ఇప్పటి ఆయన మరణానికి కారణమైందన్నారు. ఇలా గతంలో గిరిజనులకు సేవలు చేస్తున్న ఆదివాసీ హక్కుల నేత స్టాన్ స్వామికి జైలులో అనారోగ్యం వస్తే వైద్యం అందించలేదని, ఆయన జైలులోనే మృతి చెందారని వారు గుర్తు చేశారు. సాయిబాబా జైలు నుండి విడుదలైన ఆరు నెలల తరువాత మరణించారని, సర్కార్ నియంతృత్వానికి మేథావులు బలైపోతున్నారని ప్రొఫెసర్ సాయిబాబా కేసు దేశంలోనే సంచలనమైందని ఈ సందర్భంగా పసుపులేటి నాగేశ్వరరావు, ఆర్వి. కుమార్, ఎల్ఎస్ రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు గద్దం శ్రీనివాసరావు, నజీరుద్దీన్, దుర్గారావు, జీవి. రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

### -ఎదురెదురుగా ఢీకొన్న ట్రాలీవాహనం-బైక్





**దేవరుప్పుల, అక్టోబరు 20 (ప్రభాతవార్త):** ట్రాలీవాహనం - బైక్ లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామ బస్టాండ్ వద్ద నెలకొంది. సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దేవరుప్పుల మండలం గొల్లపల్లి శివారు జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై వెనుక నుంచి ఆర్టీసీ బస్సును టీఎస్ 08 ఎఫ్ఎఫ్6836 నంబరుగల బైక్ ఓవర్టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ఏపీ 36 టిబి 0985నంబరుగల ట్రాలీ వాహనాన్ని ఢీకొట్టింది. ఈసంఘటనలో బైక్పై ప్రయాణిస్తున్న కర్నూరు జిల్లా ముగితి కి చెందిన బోయ నర్సింహా(20), అదేవిధంగా వనపర్తి జిల్లా మదనపురం కు చెందిన చిరోలు భారత్(22) ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కాగా, ట్రాలీ వాహనంలో ఉన్న ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను 108వాహనంలో చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలి



**పాలకుర్తి, అక్టోబరు 20 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలని మండల కాంగ్రెస్పార్టీ నాయకులు అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసినటువంటి అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. శనివారం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్సపొందుతూ మృతిచెందిన లకావత్ శ్రీను మరణానికి కాంగ్రెస్పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. తమ నాయకురాలు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీమంత్రి 35ఏళ్ల రాజకీయ జీవితం అనుభవించి పదినెలలు లేకపోయేసరికి ఓటమిని జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నంచేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శ్రీను మరణానికి కారకులైన ఆరుగురు వ్యక్తులు మీ బీఆర్ఎస్ కార్యకర్తలేనని ఆరోపించారు. దానిని పక్కదారి పట్టించడంకోసమే కాంగ్రెస్నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్యగౌడ్, జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జలగంకుమార్, గుగ్గిళ్ల ఆదినారాయణ, మాజీ ఎంపీపీ యాకసోమయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్నాయక్, పట్టణ మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, చిలువేరు కృష్ణమూర్తి, ఎండి.సలీం, మూల వెంకటేశ్వర్లు, లావుడ్య భాస్కర్, సుధాకర్, రమేష్, పుల్లయ్య, రంగయ్య, మహేందర్రెడ్డి, వెల్లి దేవేందర్రెడ్డి పాల్గొన్నారు.

## రైతుబంధు విడుదల చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలోధర్నా

**బచ్చన్నపేట, అక్టోబరు 20 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేయకుండా రైతులపట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులతో కలిసి ఆదివారం పెద్దఎత్తున ధర్నా, రస్తారోకో నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు వెంటనే రైతుబంధు విడుదల చేయాలని కాంగ్రెస్ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్పార్టీ నాయకులను పోలీసులు అరెస్టుచేసి పోలీస్స్టేషన్కు తరలించారు.

# నేరాలు-దారుణాలు

## విలేకరిపై దాడి చేసిన నిందితులు అరెస్ట్

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** మండలంలోని జగదాంబగుంపు వద్ద ఈ నెల 17వ, తేది రాత్రి విలేకరి నిట్ట సుదర్శన్పై దాడికి పాల్పడిన వారిలో ముగ్గురు నిందులను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపినట్లు డీఎస్పి చంద్రభాను ఆదివారం తెలిపారు. సుభాష్నగర్కు చెందిన రెడ్డిబోయిన వంశీ, ఆజద్నగర్కు చెందిన మూచకుర్తి ప్రేమ్కుమార్, హనుమంతులపాడుకు చెందిన ఎడారి ఉదయ్కుమార్లను రిమాండ్కు తరలించారు. వారి వద్ద నుండి దాడికి ఉపయోగించిన ఇనుపరాడు, బీరు సీసాలను సీజ్ చేశామన్నారు. పరారీలో ఉన్న మిగతా వ్యక్తులను త్వరలో పట్టుకొని కోర్టు ముందు హాజరుపరుస్తామన్నారు.

## విద్యుత్షాక్తో కౌలురైతు మృతి..?



**కూసుమంచి, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):** కూసుమంచి మండలం, నాయకన్గూడెం గ్రామంలో విషాదం అలుముకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రైతు కిన్నెర శ్రీను (38) భగత్వీడు సమీపంలో తాను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న పొలానికి ఆదివారం సాయంత్రం నీళ్లు పెట్టేందుకు వెళ్లి మోటార్ ఆన్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా భార్య, కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని విలపించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఘటనపై పోలీసులను వివరణ కోరగా తమకు ఏలాంటి ఫిర్యాదు అందలేదని, అందితే పూర్తివివరాలు తెలియపరుస్తామన్నారు.

## కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం సీఎం రేవంత్ రైతులకు క్షమాపణలు చెప్పాలి

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్



**టేకులపల్లి, (ప్రభాతవార్త), అక్టోబర్ 20:** టేకలపల్లి మండలంలోని బస్టాండ్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన రైతు వ్యతిరేక చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, సీఎం రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిగా నేరవేర్చలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గల ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్రావు, బోడ బాలునాయక్, అప్పారావు, కిషన్, బాలకృష్ణ మౌలానా, మండల బీఆర్ఎస్ నాయకుల పాల్గొన్నారు.




# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నది జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మురళీకృష్ణ మాచార్యులు, మధు, పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని



భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డు, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యే పాయం చొరవతో బీటీ రోడ్డుకు నిధులు మంజూరు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ గౌతమీ పురం కాలనీ ముత్యాలమ్మ గుడి నుంచి సోంపల్లి జడ్పీ రోడ్డు వరకు సుమారు కోటి రూపాయల వ్యయంతో 1.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికై పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు నిధులు మంజూరు చేయించడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇటీవల రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి సమస్యను వివరించగా అందుకు స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మండల కాంగ్రెస్ కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరిపారు. అభివృద్ధే ధ్యేయంగా పాయం పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మైనార్టీజిల్లా అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్ -బీ బ్లాక్ అధ్యక్షురాలు నాగమణి, పట్టణ అధ్యక్షురాలు మందా నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన సతీష్, కైపు శ్రీనివాస్‌రెడ్డి, దాసరి సాంబయ్య, చిప్ప రాజు, భజన ప్రసాద్‌కుమార్, శనగ కిషోర్ పాల్గొన్నారు.

## జక్కిడితో నిమ్మల

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన ప్రెసిడెంట్ అభ్యర్థి జక్కిడి శివచరణ్‌రెడ్డిని ఆదివారం హైద్రాబాద్‌లోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శక్తి వంచన మేరకు కృషి చేశానని, మండలంలో ఎక్కువ యువత సభ్యత్వాలు నమోదు చేసినట్లు ఆయనకు తెలిపారు.

## ఐద్వా మహాసభలకు తరలి రండి

*సారపాక, ప్రభాతవార్త :*

ఐద్వా రాష్ట్ర మహా సభలకు తరలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఎస్కే అభిధా పిలుపునిచ్చారు. ఆదివారం సారపాక సుందరయ్యనగర్‌లో మహిళా సంఘం కార్యదర్శి పాపినేని సరోజన అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభిధా మాట్లాడుతూ .. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందని, అందుకు 21వ తారీఖున మహిళలు పెద్ద సంఖ్యలో సుందరయ్య నగర్‌నుంచి కదలాలని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలంటే మనందరం పెద్ద ఎత్తున మహాసభలు బహిరంగ సభకు వెళ్ళి తెలుసుకుని రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వలూరి నాగమణి, నూర్జాన్, సుశీల, అలివేల వెంకటరమణ, బురం కుమారి, సంధ్య, శైలజ, సరళ, లావణ్య, విజయ, ప్రభావతి, ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బీఎన్ఆర్‌కు దక్కిన అరుదైన గౌరవం

**-రాష్ట్ర స్థాయి నంది అవార్డు అందుకున్న వైనం**

**-వెల్లువెత్తుతున్న అభినందనల వెల్లువ**

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సారపాకలో బ్రిలియంట్ విద్యాసంస్థలను నెలకొన్ని అనేకమంది పేద, బడుగు విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న బీఎన్ఆర్‌కు అరుదైన అవార్డు వరించింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసీఎస్ వల్లూరి, ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా.ఏ.పి.జె.అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులకు ఎంపిక చేయగా అందులో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ ఎంపికవ్వడం గమనార్హం. కాగా ఆదివారం రవీంద్రభారతిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, సంఖ్యాశాస్త్రజ్ఞులు దైవజ్ఞ శర్మ, సినీ ఆర్టిస్టులు తదితరుల చేతులమీదుగా నంది అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సారపాక ప్రముఖులు మాట్లాడుతూ .. సారపాక కీర్తి పతాకాన్ని రాష్ట్ర నలుమూలల ఎగురవేసిన ప్రముఖ విద్యావక్త, విద్యావిశారద బీఎన్ఆర్‌కు ఈ అవార్డు వరించడం హర్షణీయమని అన్నారు. మున్ముందు కూడా ఎన్నో అత్యున్నత పురస్కారాలను పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

## భద్రాద్రి రామయ్యసేవలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ కుటుంబసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఎస్పీ దంపతులు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ చేశారు.

## మాలల మహాపాదయాత్రకు తరలిరండి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దళితరత్న పిల్ల సుధాకర్ నేతృత్వంలో ఈ నెల 25న జరగబోయే మాలల మహాపాదయాత్రకు భారీగా మాలలు తరలి రావాలని ఆ సంఘ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి, పాదయాత్ర జిల్లా కమిటీబాధ్యులు తోటమళ్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, పాదయాత్ర జిల్లా కమిటీ బాధ్యులు గణపతి, జిల్లా ఉపాధ్యక్షుడు పాదయాత్ర జిల్లా కమిటీ బాధ్యుడు పల్లింటి రమేష్, జిల్లా నాయకురాలు బోడ దివ్య, మద్దెటి జయ, బోజ్జ వెంకటేశ్వర్లు, సెనగ నరసింహారావు, శనగ నిర్మల, శనగలక్ష్మి, బర్ల నరసమ్మ, పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన గూండాలను కఠినంగా శిక్షించాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*




ఇటీవల ఇల్లందులో జర్నలిస్టుపై దాడి చేసిన గూండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సమాజం కోసం పోరాడి వారే పక్షాన సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపందా వ్యవసాయ కార్మిక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి సాయన్న అన్నారు. ఆదివారం భద్రాచలంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో సాయన్న మాట్లాడుతూ .. కష్టజీవులకు అండగా ఉండే సమాజంలో జరుగుతున్న అసమానతలను ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను దోపిడీలను ప్రపంచానికి తెలియజేసే ఎలక్ట్రానిక్ మీడియా అండ్ ప్రింట్ మీడియా మిత్రులు సమాజం కోసం ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలను, కుటుంబాలను పణంగా పెట్టి ఎంత నిర్బంధం ఎదురైనా వెనకడుగు వేయకుండా అవసరం అయితే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న వారిపై దాడి చేయడం సరైంది కాదని, దాడి చేసిన వారికి ఈ ప్రభుత్వం, న్యాయస్థానం సరైన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాజు, సరోజిని, దుర్గ, రాజేష్, వెంకటేశ్వర్లు, నరసింహారావు, మల్లేష్, ద్రౌపతి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

నేడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటిడిఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటిడిఏ సమావేశ మందిరంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

# ఏ సమస్య ఉన్నా మాకు తెలియజేయండి...

**- పనులను వాయిదా వేయకుండా పూర్తి చేసుకుంటే ఒత్తిడి ఉండదు**
**- పోలీసులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు ప్రతీరోజు వ్యాయామం చేసుకోవాలి**
**- సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమంలో ఎస్పీ రోహిత్‌రాజు**






*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:* కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బందికి స్ట్రెస్ మేనేజ్‌మెంటన ఇన్ పర్సనల్ లైఫ్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సూచనల మేరకు డీఎస్పీ అబ్దుల్ రెహామాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత జీవితంలో, ఉద్యోగ జీవితంలో పని ఒత్తిడిని ఏ విధంగా తగ్గించుకోవాలనే అంశంపై స్థానిక పీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల జిల్లా పోలీస్ శాఖలో జరుగుతున్న కొన్ని సంఘటనల దృష్ట్యా పోలీసు శాఖలో పనిచేసే సిబ్బంది, అధికారులతో మానసికంగా దృఢంగా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిపుణులైన జవ్వాది వెంకటేశ్వరరావు పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బందికి ఒత్తిడిని తగ్గించుకోవడంపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... విధుల నిర్వహణలో భాగంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పోలీస్ శాఖలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. ఎంత పెద్ద సమస్యనైనా పరిష్కరించుకునే విధంగా మార్గాలను ఎంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. పనులను వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటే ఒత్తిడి పెరిగే అవకాశం ఉండదని అన్నారు. ప్రతీరోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, శివ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కల్లోజికి మనో ధైర్యం కల్పించిన అల్లం నారాయణ





*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* తన తల్లిని కోల్పోయి శోకసంద్రంలో ఉన్న సీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ హెచ్ 143 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాదికారి, హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ యోగి, చిన్న పత్రికల రాష్ట్ర అధ్యక్షుడు రమణకుమార్‌లు మనోధైర్యం కల్పించారు., హేమచంద్రాపురంలోని కల్లోజి ఇంటికి వెళ్లి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కల్లోజి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకుడు చంద్ర నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ, టెంజు అధ్యక్షుడు వట్టికొండ రవి, మన తెలంగాణ స్టాఫర్ క్రాంతికుమార్, సూర్య సీమకుర్తి రామకృష్ణ, ప్రజాజ్యోతి అశోక్, కెరటం శ్యాం, జనంసాక్షి పురుషోత్తం, చింతల చిరంజీవి, మొగిలి, డాక్టర్ తరుణ్, ప్రేం సాగర్, సాయిచరణ్‌లు పాల్గొన్నారు.

## ఫారెస్టులో అక్రమ ఇసుక రవాణా

**- 2 ట్రాక్టర్లను పట్టుకున్న అటవీ అధికారులు**



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* మండలంలోని రేగళ్ల ఫారెస్టులో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. రేగళ్లకు చెందిన కొందరు ట్రాక్టర్లను ఇసుక వ్యాపారానికి ఉపయోగిస్తున్నారు. రేగళ్ల అటవీ ప్రాంతమంతా వైల్డ్ లైఫ్ జోన్‌లో ఉన్నప్పటికీ ఫారెస్టు అధికారుల కళ్లుగప్పి ఇసుక వ్యాపారాన్ని కొనసాగిస్తునర్నారు. అయితే ఆదివారం అటవీ ప్రాంతంలో ఇసుకను తీసుకొస్తున్న రెండు ట్రాక్టర్లను ఫారెస్టు బీట్ ఆఫీసర్ శంకర్ పట్టుకున్నారు. అదుపులో తీసుకున్నారు. మరో ట్రాక్టర్ డ్రైవర్ తెలివిగా ట్రాక్టర్‌ని తప్పించే ప్రయత్నం చేశాడు. ఆ ట్రాక్టర్‌ను సైతం పట్టుకొని కేసు నమోదు చేస్తామని బీట్ ఆఫీసర్ తెలిపారు. ఇదిలా ఉండగా ట్రాక్టర్ పట్టుకున్న సందర్భంలో ట్రాక్టర్ యజమానులు ఇసుకను ఒక దగ్గర అన్‌లోడ్ చేసి పరారైనట్లు తెలుస్తుంది.

# కార్మిక ప్రాంతంలో మద్యం సిండికేట్ దందా...

**- కార్మిక ప్రాంతంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు**
**- బెల్టు షాపులకు తరలిస్తున్న కాస్ట్లీ మద్యం**
**- ఎక్సైజ్ అధికారుల అండదండలతో బెల్టుషాపుల నిర్వహణ**
**- చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియుల వేడుకోలు**

*రుద్రంపూర్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* కార్మిక ప్రాంతంలో మద్యం సిండికేట్ దందా యధేచ్ఛగా కొనసాగుతోంది... జిల్లాలోని కార్మిక ప్రాంతమైన రామవరంలో జాతీయ రహదారి వెంట మూడు వైన్‌షాపులు ఉన్నాయి. అయితే ఆ వైన్‌షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తున్నారు. బెల్టు షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొంది. గతంలో ఉన్న వాటి కంటే రెట్టింపు సంఖ్యలో బెల్టు షాపుల ఏర్పాటుతో వైన్ షాపుల యజమానులు జేబులు నింపుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. మూడు వైన్‌షాపులకు సిండికేట్‌గా ఏర్పాటై ఒక్కటే స్టాక్ పాయింట్ వద్ద నుంచి బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. అయితే రామవరం వచ్చి కొనుగోలు చేయలేని వారు తమ ఇంటి వద్ద ఉండే బెల్టు షాపులను ఆశ్రయిస్తున్నారు. దీంతో బెల్టు షాపుల నిర్వాహకులు బ్రాండ్‌ను బట్టి రూ.20 నుంచి రూ.30, ఫుల్ బాటిల్ రూ.50నుంచి రూ.100 వరకు అధనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అధిక రేటుపై ప్రశ్నిస్తే వైన్‌షాపు యజమానులు మా వద్ద క్వార్టర్‌కు రూ.20 వరకు అధికంగా వసూలు చేస్తున్నారని, ధరలు అదే విధంగా అమ్ముతామని అంటున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు.

**- బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ అధికారులు...**

ఎక్సైజ్ అధికారులు వైన్ షాపుల వైపు అసలు కన్నెత్తి చూడటం లేదు. నెలనెలా వారికి మామూళ్లు వైన్ షాపుల నుంచి అందుతున్నాయని, దీంతో వారు ఇటువైపు రావడం లేదని ప్రజలు అంటున్నారు. ఎక్సైజ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల వైన్ షాపు యజమానులు ఇష్టారీతిన బెల్టు షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నారని, స్వయంగా ఎక్సైజ్ అధికారులే ఈ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

**- గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపులు...**

రామవరంలోని వైన్‌షాపుల పరిధిలోకి వచ్చే గ్రామాల్లో పదుల సంఖ్యలో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. రామవరంలో వైన్ షాపులు ఉన్నా కానీ రామవరంలోని అన్ని వార్డుల్లో, కాలనీల్లో ఒక్కో లైన్‌కు రెండుమూడు బెల్టు షాపులు ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యంగా కిరాణా షాపులు నిర్వహించుకునే వారే ఈ బెల్టుషాపులను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. రామవరంతో పాటు త్రీ ఇంక్లైన్, 4 ఇంక్లైన్, ధన్బాద్, రుద్రంపూర్, గౌతంపూర్, పెనగడప ఇలా అన్ని ప్రాంతాల్లో బెల్టు షాపులను ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తున్నారు.

**- బెల్టు షాపులతో గ్రామాల్లో నేరాలు...**

గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వహణతో 18 సంవత్సరాలు నిండని యువకులు మద్యానికి బానిసై వారి భవిష్యత్తును అంధకారం చేస్తుకుంటున్నారు. కూలీ పనులు చేసుకునే వారు వారికి పనిచేస్తే వచ్చే డబ్బులను బెల్టు షాపుల్లో మద్యానికే వెచ్చించడంతో వారి కుటుంబంలో గొడవలు వస్తున్నాయి. బెల్టు షాపులతో దొంగతనాలు, నేరాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు ఈ సిండికేట్ దందాకు చెక్ పెట్టి వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని కార్మిక ప్రజలు కోరుతున్నారు.

## ఏది మతం... ఏది మానవత్వం...

**- న్యాయం చేయాలని భార్యాభర్తల వేడుకోలు**

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* పాల్వంచ పట్టణంలోని మసీదు కాంప్లెక్స్‌లో ఇమ్రాన్ అనే వ్యక్తి తన అరోగ్యం పరిస్థితి బాగోలేక పది నెలల రెంట్ కట్టలేకపుఒయాడు. ఆ కారణం చేత మసీదు కమిటీ వారు అకారణంగా అతనికి తెలియకుండా మరో వ్యక్తికి ఆ రూంను కేటాయి ం చారు. తన సామాన్లు మొ త్తం దౌర్జన్యంగా తాళ్లు కట్టి



కట్టర్‌తో మరీ కట్ చేసి బయట పడేశారు. ఇది ఇంత అన్యాయమా... అదే మతం వారు మానవత్వం మరిచి అతని పరిస్థితికి సహాయం చేయాల్సింది పోయి ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తిని ఇంకా ఇబ్బంది పెట్టడం చాలా బాధాకరం. ఇక్కడ డబ్బే ముఖ్యంగా భావిస్తున్నారు తప్ప గొప్పగా చెప్పుకునే వారు మత ఆచారాలను మాత్రం పాటించడం లేదు. తమకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని, నష్టపరిహారం చెల్లించాలని వారు కోరుతున్నారు.

# జాతీయస్థాయి అవార్డును ఆపడం అమానుషం, అన్యాయం



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

అత్యంత ప్రతిభ పాటవాలతో, అకుంఠిత దీక్షతో, కఠోర పరిశ్రమతో జానీ మాస్టర్ సంపాదించిన జాతీయ స్థాయి అవార్డును ఆపడం అమానుషం, అన్యాయమని, జానీ మాస్టర్‌పై పెట్టిన పోక్సో కేసులు, ఇతర కేసులు నిరాధారం, కుట్రపూరితం అని అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... అతి సామాన్య స్థాయి నుంచి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అచంచలమైన ఆత్మవిశ్వాసంతో, అకుంఠిత దీక్షతో, కఠోర పరిశ్రమతో, గ్లోబల్ స్థాయి కొరియోగ్రాఫర్‌గా ఎదిగిన జానీ మాస్టర్‌పై కావాలని కుట్ర పూరితంగా తాను చేయని తప్పులో తనను ఇరికించి తనకు వచ్చిన ఉత్తమ జాతీయ కొరియోగ్రాఫర్ అవార్డును అడ్డుకోవడం సరికాదన్నారు. తన వెన్నంటే ఉన్న వారు తనకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. మేమంతా జానీ మాస్టర్‌కు బాసటగా నిలిచి అండగా ఉండి ఆయన విడుదలకు పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ జీఎం ఆందెల ఆనందరావు, ఆళ్ల రాఘువ, శ్రీపాద సత్యనారాయణ, అల్లి శంకర్, తాండూర్ ధన్‌రాజు, సుభాకర్, పీక కృష్ణలు పాల్గొన్నారు.

# మళ్లీ కలుసుకున్న పూర్వ విద్యార్థులు - అనుబోస్ కాలేజీలో సందడి



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని బొల్లోరిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985-86 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా మరోసారి కలుసుకున్నారు. రెండవసారి వీరంతా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో అందరూ గెట్ టూ గెదర్ నిర్వహించుకొని సంతోషంగా గడిపారు. మరల రెండోసారి కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి సుమారు 105 మంది విద్యార్థులుగా మారి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఆనందంగా, ఆహ్లాదంగా బాల్య జీవితాలను గుర్తు చేసుకుంటూ మధుర స్మృతులను గుర్తు తెచ్చుకుంటూ గడపటం జరిగింది. ప్రస్తుత పరిస్థితులు, వారి వారి కుటుంబ నేపద్యంలో, పిల్లల చదువులు, ఇతర విషయాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. స్నేహపూరిత వాతావరణంలో మరలా కలుసుకొని, ప్రతీ ఏడాది ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుందామని వారు తీర్మానించుకున్నారు.

# బ్యాటరీ ట్రైసైకిల్ అందజేత



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని పాత పాల్వంచ వాసి బాబూరి గీత (వికలాంగురాలు). వీరిది చాలా నిరుపేద కుటుంబం. వారి కుమారుడు కూడా 22 సంవత్సరాలు వచ్చిన తర్వాత సరిగా నడవలేక పోవడంతో కుటుంబ భారాన్ని మొత్తం ఆమె మోస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తునర్నారు. ఈ విషయం కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పన దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన కల్పన చౌదరి రూ.40 వేలు ఆర్థిక సాయంతో పాటు బ్యాటరీ ట్రైసైకిల్‌ను అందించారు. ఆమె చేతుల మీదుగా ట్రైసైకిల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ రూప్లా నాయక్, హరినాధ్ చౌదరి పాల్గొన్నారు.

# పూర్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని నవభారత్ కర్మాగారంలో పనిచేసిన పూర్వ ఉద్యోగులు అపూర్వ సమ్మేళనం ఆదివారం స్థానిక లారీ అసోసియేషన్ హాల్‌లో జరిగింది. గతంలో సంస్థలో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు ఉద్యోగులను కమిటీ శాలువ, పూల బొకేలతో సత్కరించారు. కర్మాగారంలో తమ గత అనుభవాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నవభారత్ మాజీ ఏవో ఆలీ, కమిటీ సభ్యులు సుబ్బారావు, పీవీ సుబ్బారావు, పీఎస్‌ఎన్ రెడ్డి, చారీ పాల్గొన్నారు.

# ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# విలేఖరిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




*పాల్వంచ టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

జిల్లాలోని ఇల్లెందులో విలేఖరిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పాల్వంచ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయంలో ఆదివారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, విధినిర్వహణలో భాగంగా వార్తల సేకరణకు వెళ్లే విలేఖరులపై ముమ్మందు ఇలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరలా ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా దుండలను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొండలరావు, కార్యదర్శి షేక్ సుభాని, చంద్రగ నరసింహారావు, శనగా రాంచందర్‌రావు, అబ్బురాం, తోట శ్రీణివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీనాయక్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు., ముఖ్య అతిథిగా ఆకుల రాజేష్, బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని మండలంలోని లాలుతండా, బోరింగ్‌తండా, వేపలగడ్డ, సీతారాంపుంర గ్రామాల్లో సభ్యత్వ నమోదు చేశారు. మన ప్రధాని మోడీ విశ్రాంతి లేకుండా భారత దేశ ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ మధ్య తరగతి అని తేడా లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్నారన్నారు. బీజేపీకి మద్దతుగా 8800002024 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తేజావత్ దినేష్, శివకృష్ణ, గణేష్, ప్రవీణ్, సాయి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి తరలిన ఏఈవోలు



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల గురించి అన్ని జిల్లాల వ్యవసాయ విస్తరణ అధికారులతో హైదరాబాద్‌లోని షాకీబుపేట్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జిల్లాలోని ఏఈవోలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు నరసింహారావు, రవీందర్‌రావు, సందీప్, రమేష్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# దుమ్ము దూళీ నివారణకు చర్యలు తీసుకోవాలి

## మణుగూరు ఏరియా

## టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి

*మణుగూరు, ప్రభాతవార్త, :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొత్తగా ఏర్పాటు అయిన ఓసీ-2 సైట్ ఆఫీసు, కొండాపురం గనులకు వెళ్లే ప్రధాన రహదారి వెంట విపరీతమైన దుమ్ము, దూళీ ఉంటుందని నివారణకు చర్యలు తీసుకోవాలని ఏరియా టీబీజీకేఎస్ వైఎస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రహదారి వెంట వెళ్లాలంటే కార్మికులు ఇబ్బంది పడుతున్నారని దుమ్ము, దూళీలో వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. అనేక మంది కార్మికులు శ్వాసకోశ, కంటి వ్యాదులకు గురవుతున్నారని , కార్మికుల ఆరోగ్యంపై యాజమాన్యం దృష్టి పెట్టి దుమ్ము దూళీ వ్యాపించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## దుమ్ముగూడెం తహసిల్దార్ చొరవకు పలువురు ప్రశంసలు

### -ఎటపాక మండల అధికారుల సమన్వయంతో గోతులు పూడ్చివేత పనులు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలంలో కన్నాయిగూడెం, సీతంపేట, ఎటపాక తదితర గ్రామాల వద్ద ప్రధాన రహదారిపై భారీ గోతులు ఏర్పడి అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నిత్యం పర్ణశాలకు అనేక మందియాత్రికులు వాహనాలపై వస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదానికి చలించిన దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ శనివారం కన్నాయిగూడెం గ్రామ సమీపంలో రహదారిపై ఉన్న కొన్ని గోతులను సొంత ఖర్చులతో పూడ్పించారు. దీంతో



తహసిల్దార్‌ను పలువురు అభినందించారు. ఇదిలా ఉండగా ఎటపాక మండలంలో ఉన్న ఆ గ్రామాల్లో ఇంకా గోతులు ఉండడంతో ఆదివారం నాడు ఎటపాక తహసిల్దార్‌తో మాట్లాడి ఇద్దరి అధికారుల సమన్వయంతో మిగిలి ఉన్న గోతులను మట్టితో పూడ్పించారు. ఇద్దరు అధికారులు తీసుకున్న చొరవ పట్ల ఆయా గ్రామ ప్రజలతో పాటు వాహనదారులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు భద్రాచలం – చర్ల రహదారిపై తిరుగుతూ ఆ గోతుల వద్ద నరక యాతన పడుతున్నారు. తాత్కాలికంగా అయినా దుమ్ముగూడెం, ఎటపాక మండలాలకు చెందిన తహసిల్దార్‌లు మానవతా దృష్టితో తీసుకున్న ఈ చర్యల పట్ల కొన్ని ప్రమాదాలు జరగకుండా నివారించినట్లు అవుతుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వారి కృషిని అభినందిస్తున్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన



*ఎర్రుపాలెం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*


రైతుభరోసా కింద రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మీనవోలు ప్రధాన సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు రైతుభరోసా పథకంతోపాటు రుణమాఫీ పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. రైతుభరోసాను సబ్‌కమిటీ నివేదిక పేరుతో వాయిదా వేయటం సరైందికాదన్నారు. లక్షలాదిమంది రైతులకు రుణమాఫీ కాలేదని తక్షణమే అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, మాజీ జడ్పీటీసీ శీలం కవిత, మాజీ వైస్‌ఎంపీపీ రామకోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కుడుముల మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు యన్నం శ్రీనివాసరావు, సంక్రాంతి కృష్ణారావు, సగ్గుర్తి కిషోర్‌బాబు, యరమల భాస్కర్‌రెడ్డి, శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కామిశెట్టి పవన్, రామిశెట్టి సుజాత, ఇనుపనూరి భాస్కర్‌రావు, తోటపల్లి బాలరాజు, గొల్లపూడి యాకోబు, దేవరకొండ రవి, రామిశెట్టి రామకృష్ణ, లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్.హుస్సేన్, తోట శ్రీనివాసరావు, మాచినేని నాగమణి, పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తికి గాయాలు



*బోనకల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మడుపల్లి నాగేశ్వరరావు తన వ్యవసాయ భూమిలో కూలీలతో పత్తి తీయిస్తుండగా ఆదివారం కురిసిన అకాల వర్షానికి సమీప ప్రాంతంలో పిడుగు పడింది. దీంతో నాగేశ్వరరావు అక్కడికక్కడే కుప్పకూలి స్పృహ కోల్పోయాడు. తోటి కూలీలు ప్రథమ చికిత్స అందించి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సిపిఐ నాయకురాలు సామ్రాజ్యంకు నివాళి



*బోనకల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధురాలు మందడపు సామ్రాజ్యం (90) ఇటీవల మృతి చెందారు. ఆమె దశదిన కర్మను కుటుంబ సభ్యులు స్వగృహంలో ఆదివారం నిర్వహించారు. ముందుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సూర్యదేవర పామిదత్, పారుపల్లి రాఘవులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్, సిపిఐ నాయకులు కొంగర రామారావు, పారుపల్లి నర్సింహారావు, కొంగర కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ పారుపల్లి కరుణలతో కలిసి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ సర్పంచ్ అప్పయ్య సహచరులుగా మందడపు పుల్లయ్య, మందడపు సామ్రాజ్యంలు గ్రామాభివృద్ధిలో ఎనలేని కృషి చేశారన్నారు. గ్రామస్థాయిలో సిపిఐ నిర్మాణం కోసం పార్టీ కార్యక్రమాల విజయవంతం కోసం కృషి చేశారన్నారు పేదలు, కష్టజీవులు, దళితులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడారన్నారు. యువత కమ్యూనిస్టుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలన్నారు. నివాళ్లర్పించిన వారిలో శాఖ కార్యదర్శి గుడిద కృష్ణ, వంగాల నర్సింహా, కొంగర కృష్ణయ్య, ఏలూరి రమేష్, చావా గోపాల కృష్ణ, సిపిఎం నాయకులు మందడపు శ్రీనివాసరావు, పారుపల్లి పూర్ణచందర్ రావు, మందడపు రామారావు, కాంగ్రెస్ నాయకులు గంగసాని రాఘవరావు, టిఆర్ఎస్ నాయకులు గాలి కోటయ్య ఉన్నారు

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన



*బోనకల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మాయ మాటలు చెప్పి రోజుకో మాట చెబుతూ మోసం చేస్తోందని టిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బోనకల్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మధిర మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారం కోసం రైతుభరోసా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని మాయమాటలు చెప్పి తీరా గద్దెనెక్కాక రైతు భరోసాను పక్కన పెట్టి రోజుకో మాట మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బోనకల్ మండలాధ్యక్షులు మోదుగు నాగేశ్వరరావు, మండల నాయకులు కొనకంచి నాగరాజు, తన్నీరు పుల్లారావు, కోటపర్తి రామారావు, కంచర్ల బాబు, పార ప్రసాద్, బాల్‌బోయిన కోటేశ్వరరావు, యూత్ నాయకులు నజీర్, రేగల వీరయ్య, రైతు సంఘాల నాయకులు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

## మణుగూరులో బీఆర్ఎస్ రాస్తారోకో

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 20*

: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతాంగానికి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నాయకులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నో హామీలతో ప్రజలకు ఆశ చూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు మొండి చేయి చూపించే విధంగా ప్రకటనలు చేయడం బాధాకరమని అన్నారు. నిన్నమొన్నటి వరకు ఇదిగో అదిగో అంటూ రాష్ట్ర మంత్రులు రైతులను మోసపూర్తి ప్రకటనల ద్వారా మభ్యపెట్టారని అన్నారు. ఈ



కార్యక్రమంలో మణుగూరు మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ నాయకులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కుంట లక్ష్మన్, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, ఎడ్ల శ్రీనివాస్, బోశెట్టి రవి, తుర్క రామకోటి, మడి వీరన్నబాబు, అక్కి నర్సింహారావు, చెన్నకేశవులు, రంజిత్, శ్రీను, వెంకటసోములు, రామారావు, వెంకటయ్య, విక్రమ్, నర్సింహారావు, జ్యోతి, మాధవి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ బాబాయ్, అబ్బాయిలు

**-పర్యావరణ ప్రేమికులు .. పాముల పాలిట రక్షకులు**

**-పాములు కనిపిస్తే చంపకుండా సమాచారం ఇవ్వాలంటూ ప్రచారాలు**

**-లాభాపేక్షలేని వీరి పనితనానికి సర్వత్రా వెల్లువెత్తుతున్న అభినందనలు**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్‌కు చెందిన ఇద్దరు అబ్దుల్‌ఘని, షౌకత్‌అలీలైన బాబాయి, అబ్బాయిలు పరమ పర్యావరణ ప్రేమికులు.. పర్యావరణంలోని ఏ జీవికి హానీ కలగకూడదనే లక్ష్యంతో .. ముఖ్యంగా పాములు ఎక్కువగా చంపబడుతున్నాయని తెలుసుకుని ఎక్కడ పాములు ప్రత్యక్షమైన వారికి సమాచారం ఇవ్వాలంటూ ప్రచారం చేసుకుని, సమాచారం వస్తే చాలు క్షణాల్లో అక్కడికి వెళ్లి పాములను పట్టుకుని డబ్బాలలో బంధించి నిర్మానుష ప్రాంతంలో, అడవులలో వదులుతుంటారు. వీరి సేవలు ఇలా భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా చేస్తుండడంతో పలువురు ప్రముఖులు వీరిని అభినందనలతో ముంచెత్తుతున్నారు.

**పామును పడుతున్న అబ్దుల్ ఘని లాభాపేక్షలేని సహకారం..**

**-అబ్బాయి షౌకత్ అలీ ది**

వర్షాకాలంలో వరదలకు ఇళ్లలోకి ప్రభుత్వ కార్యాలయాల్లోకి కూడా పాములు చేరుతుంటాయి. కొన్ని సందర్భాలలో వాటిని గమనించక పాముకాటుకు గురైన వారు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో బూర్గంపహాడ్ మండల వాసులకు పాములు కనిపిస్తే వెంటనే స్థానిక పాముల సాహెబ్‌లకు సమాచారం అందిస్తుంటారు. ఇళ్లలోకి పాములు చేరిన ప్రభుత్వ కార్యాలయాలల్లో పాఠశాలల్లో పాములు కనిపించిన వెంటనే పాముల సాహెబ్‌కు సమాచారమిస్తే చాలు క్షణాలలో వారు అక్కడికి చేరుకుని ఎవరికి ఏ హాని కలగకుండా పాములను పట్టుకొని డబ్బాలలో బంధించి అటవీ ప్రాంతంలో వదలుతారు. గత ఎనిమిది దశాబ్దాలుగా పాముల సాహెబ్స్ వారి వారసులు ఇలానే పాములు పట్టి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు. పాము కాటుకు గురైన వారికి కూడా వీరి కుటుంబం చికిత్సలు అందిస్తుంది. ఇలా వీరి కుటుంబ నాలుగు తరాలుగా అటు ప్రజలను పాములను కూడా కాపాడుతున్నారు.

**-చారిత్రక నేపథ్యం:**

బూర్గంపహాడ్ గ్రామానికి చెందిన అబ్దుల్ గని ముత్తాత మహ్మద్ హుస్సేన్ అలీ కాలం నుంచి పాములు పట్టి ప్రజలను కాపాడుతున్నారు. ఆయన బూర్గంపహాడ్ పెద్ద రైతు వ్యవసాయం వృత్తిగా పాములు పట్టడం ప్రవృత్తిగా ఆయన మార్చుకున్నారు. పాము కాటుకు గురైతే ఆయన వైద్యం చేసి నయం చేసేవాడు. ఆయనతో పాటుగా వారి కుటుంబసభ్యులకు కూడా ఇది వారసత్వంగా వస్తూ ఉంది. ఆయన కుమారులు మహబూబ్ ఆలీ సులేమాన్లు కూడా పాములు పట్టుడం నేర్చుకున్నారు. తండ్రి వారసత్వంగా పాము కాటుకు చికిత్స కూడా చేసేవారు. పూర్వం అన్నత్రులలో పాము కాటుకు సరైన వైద్యం అందని రోజులు బూర్గంపహాడ్ తాలూకాలో వీరి వైద్యానికి మంచి గుర్తింపు ఉండేది. వీరి తరువాత సులేమాన్ కుమారుడు హుస్సేన్ అలీ, మహబూబ్ అలీ కుమారుడు. అబ్దుల్ మనీ పాములు పట్టే బాధ్యతలు తసుకున్నారు. ప్రస్తుతం వయసు రీత్యా హుస్సేన్ అలీ వృద్ధుడు కావటంతో ఆయన కుమారుడు షౌకత్ అలీ పాములు పట్టే బాధ్యత తీసుకున్నారు. ప్రస్తుతం బూర్గంపహాడ్ మండలంలో పాములు కనిపించిన సమాచారం వస్తే అబ్దుల్ ఘని షౌకత్ ఆలీలలో ఎవరో ఒకరు వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి పామును పట్టి ఎవరికీ హాని కలగకుండా వాటిని అటవీప్రాంతంలో వదిలేసి వస్తుంటారు. వారు ఏమీ ఆశించకుండా నిస్వార్ధంగా ప్రజల భయాందోళనలు పొగొట్టేందుకు చేస్తుంటారు. పాములను ఎవరు చంపవద్దని, పాము కనిపిస్తే తమకు సమాచారమివ్వాలని వారు కోరుతుంటారు. జీవ వైవిధ్యంలో భాగంగా భూమిపై పాములు కూడా జీవించాలని వారు సూచిస్తుంటారు. పాములకు ఏదైనా నొప్పి కలిగిస్తేనే అవి కాటు వేస్తాయని, లేకుంటే వాటి దారిని అవి వెళ్లిపోతాయని పాముల సాహెబ్స్ చెబుతుంటారు.

బూర్గంపహాడ్ మండలంలో ఎక్కువగా గోదావరి వరదలు వస్తుంటా. వరదల సమయంలో మండలంలోని పలు గ్రామాలలో ఇళ్లు నీటమునుగుతాయి. ఈ సమయంలో పాములు ఇళ్లలోకి వచ్చి చేరుతుంటాయి. అర్ధరాత్రి ఆపరాత్రులలో కూడా పాము కనిపించిన సమాచారిమిస్తే చాలు పాముల సాహెబ్స్ ఎన్ని ఇబ్బందులున్న ప్రాంతానికి వచ్చి పాములను పట్టుకుంటారు. ఇళ్లలో చేరిన పాములను పట్టుకోవడం చాలా కష్టం. అవి ఇళ్ల పైకప్పుల లోకి, కన్నాలలోకి, ట్రంకుపెట్టెలలోకి, ఇతర సామాగ్రిలోకి చేరుతుంటాయి. వాటిని గుర్తించి చాకచక్యంగా పట్టుకోవటానికి చాలా సమయం తీసుకుంటుంది. ఒక్కొక్కసారి నాలుగైదు గంటల సమయం కూడా పడుతుంది. ఎంత ఇబ్బంది కలిగిన వారు మాత్రం పామును పట్టుకోకుండా వెళ్లిన ఘటనలు లేవనే చెప్పాలి. ఎలాంటి డబ్బులు ఆశించకుండా సామాజిక బాధ్యతగా పాములను పట్టుకుని ప్రజల ప్రాణాలను, అదే సమయంలో పాముల ప్రాణాలను కూడా వారు కాపాడుతున్నారు. ఇటీవల కాలంలో వరదల సమయంలో పలు ప్రభుత్వ కార్యాలయంలో చేరిన పాములను పలు గ్రామాల్లో ఇళ్లలో చేరిన పాములను ఈ బాబాయ్ అబ్బాయిలు చాకచక్యంగా పట్టుకొని వాటిని దూరంగా అడవిలో వదిలేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

ఇటీవల ప్రభుత్వ కార్యాలయంలోని గదిలో బీరువా చాటున ఉన్న ఓ పెద్ద పామును చూసి ఉద్యోగులు భయంతో వణుకుతూ అబ్దుల్‌గనికి సమాచారం ఇవ్వడంతో ఆ పామును చాకచక్యంగా పట్టుకుని దానిని డబ్బాల్లో బంధించి దూరంగా అడవిలో వదిలేశారు. ఆ సమయంలో ఉద్యోగులు, వీడియోలలో చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. అబ్దుల్ గని, షౌకత్‌అలీలు వృత్తి రీత్యా వేరువేరు వ్యాపారాలలో ఉన్నప్పటికి ప్రజల ప్రాణాలను కాపాడడం మాత్రం ఒక బాధ్యతగా భావిస్తూ ఉంటారు. అందుకే వీరంటే ప్రతి ఒక్కరికి గౌరవంతో కూడిన అభిమానం ఉంటుంది. వీరి మాటల్లో పామును ఎక్కడ ఉన్నా సరే దాని ప్రాణంతో పట్టుకుని ఎవరికి ఏ హానీ కలగకుండా చూస్తామని, ఒకవేళ పాముకాటుకు గురైతే మందును కూడా అందిస్తామని ఈ బాబాయి, అబాయిలు ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 9542570616, 7799800359 నెంబర్‌లను సంప్రదించాలని తెలియజేశారు.





## వామ్మో... పదడుగుల తెల్ల త్రాచుపామును...

**- భయాందోళన చెందిన హమాలీలు**

**- ఆయిల్ మిల్లులో దూరిన త్రాచుపాము**

**- చాకచక్యంగా పట్టుకున్న స్నేక్ క్యాచర్**

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

అప్పటి వరకు వారంతా తమ పనుల్లో నిమగ్నమయ్యారు. తమ పనులు చేసుకుంటున్న సమయంలో సడన్‌గా పదడుగుల తెల్ల త్రాచుపాము కనపడింది. అసలు ఎప్పుడు చూడని విధంగా ఆ పాము ఉండటంతో అక్కడ పనిచేస్తున్న వారంతా షాక్ అయ్యారు. భయాందోళన చెందారు. పాల్వంచ పట్టణంలోని ఆడమ్స్ కాలేజీ సేమీపంలోని ఓ ఆయిల్ మిల్లులో పదడుగుల తెల్ల త్రాచుపాము ఆదివారం హల్చల్ చేసింది. ఆయిల్ మిల్లులోని ఎలుకల కోసం పాము వచ్చింది. అక్కడ పనిచేస్తున్న హమాలీలు చూసి భయభ్రాంతులకు గురయ్యారు. చాలా పెద్ద పాము కనిపించడంతో దాన్ని బయటికి పంపించాలని ప్రయత్నించారు., కానీ వారి వల్ల కాలేదు. ఇక చేసేదేమీ లేక స్నేక్ క్యాచర్‌కు సమాచారం అందించారు. వెంటనే స్నేక్ క్యాచర్ వచ్చి చాకచక్యంగా పామును పట్టుకున్నారు. అందరికీ ఆ తెల్ల త్రాముపామును చూపించారు. సురక్షితంగా పాల్వంచలోని అటవీ



ప్రాంతంలో వదిలేశారు. దీంతో హమాలీలు ఊపిరి పీల్చుకున్నారు.

## ఐద్వా రాష్ట్ర మహాసభలకు ముస్తాబైన కొత్తగూడెం

**- నేడు బహిరంగ సభ.. హాజరుకానున్న జాతీయ నేతలు**

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర నాల్గవ మహాసభ నిర్వహణకు కొత్తగూడెం పట్టణం సిద్దమైంది. ఐద్వా జెండాలు, తోరణాలతో కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్లను అలంకరణ చేశారు. మహిళా ప్రదర్శన ప్రారంభమయ్యే పాత డిపో నుంచి విద్యానగర్ వరకు, బస్టాండ్ సెంటర్ నుంచి ప్రతినిధుల సభ జరిగే కొత్తగూడెం క్లబ్ వరకు జెండాలు, తోరణాలు, మహిళా అమరవీరుల ఫోటోలతో అలంకరణ



చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరవుతున్న మహాసభల సందర్భంగా 21 వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ బహిరంగ సభకు దేశ వ్యాప్తంగా అనేక మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్, ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి, ప్రధాన కార్యదర్శి మరియం ధావలే లాంటి ముఖ్య నేతలంతా కొత్తగూడెం రానున్నారు. మహాసభల నిర్వహణ కోసం ఇప్పటికే ప్రజా సంఘాల నాయకులతోటి, వసతుల కమిటీ, అలంకరణ కమిటీ, ప్రతినిధుల సభ ఏర్పాట్లు నిర్వహణ కమిటీ, భోజనాల నిర్వహణ కమిటీ, ప్రతినిధుల సభ ఏర్పాట్లు నిర్వహణ కమిటీ, కీలకమైన కమిటీలు ఏర్పాటు చేసి ఐద్వా, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు మహాసభల విజయవంతం కోసం కృషి చేస్తున్నారు.

## పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు వంశీని అభినందించిన జిల్లా ఎస్పీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన మోడెం వంశీ అనే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడిని ఆదివారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, జిమ్ కోచ్ జీ.వీ.రామిరెడ్డిలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. నిరుపేద గిరిజన క్రీడాకారుడు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకాలు సాదించి, దేశానికి కీర్తి, ప్రతిష్టలు తీసుకురావాలని హర్షణీయమన్నారు. రాబోయే రోజుల్లో గిరిజన ప్రాంతాల ప్రజల కొరకు నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో వంశీని కూడా ముందుకు రావాలని ఆహ్వానించారు. అడవి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎలా వెళ్లాడో, అదే ప్రాంతంలో నివాసంగా ఉండే గిరిజనులకు ఆదర్శప్రాయంగా పరిచయం చేయాల్సి ఉందని అన్నారు. వంశీకు భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్న సంప్రదించ్చునని భరోసా ఇచ్చారు. అదేవిధంగా జిల్లా పవర్ లిఫ్టింగ్ సభ్యులైన వైస్ ప్రెసిడెంట్ డా.శివరామకృష్ణప్రసాద్‌ను, కోశాధికారి వెంకటకృష్ణమహంతిని అభినందించారు.



## పకడ్బందీగా ఆవాస్ యోజన అర్బన్ ఇండ్ల ఆడిటింగ్

### హౌసింగ్ ఈఈ శ్రీనివాసరావు

ఖమ్మం,అక్టోబర్ 20, ప్రభాతవార్త:
నగరంలో పేదల కోసం నిర్మించిన ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియ పకడ్బందీగా జరుగుతుందని హౌసింగ్ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.ఆదిఆదివారం హౌసింగ్ఈఈ శ్రీనివాసరావు ఖమ్మం నగరంలోని వైఎస్ఆర్ కాలనీ, మల్లెమడుగులలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం భాగస్వామ్యంతో నిర్మించి డబుల్బెడ్ రూమ్ ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియను కేంద్ర బృందాలతో కలిసి నిర్వహించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ క్రింద లబ్దిదారులుగా ఎంపిక చేసి ఇండ్లు అందించిన వారి వివరాలను సేకరించి ఇంటింటికి తిరుగుతూ సమస్యలు ఏమైనా ఉన్నాయా,మౌళిక వసతులకల్పన, ఇంటిలో ఉన్న లబ్దిదారుల వివరాలు పోర్టల్లోని వివరాలతో సరిచూస్తూ కేంద్ర బృందం ఆడిట్ నిర్వహించింది. వైఎస్ఆర్ నగర్లో నిర్మించిన 204ఇండ్లు,మల్లెమడుగులో నిర్మించిన 106ఇండ్లకు ఆడిటింగ్ ప్రక్రియ జరిగిందని తెలిపారు. ఆడిటింగ్ అనంతరం కేంద్ర బృందం లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడారు.కాలనీలో కల్పించిన సౌకర్యాలు వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆడిటింగ్ బృందాల్లో ఎస్టిఎం సాయి జానేందర్, ఎస్ఆర్పి చెన్న కేశవులు, ఏపిసి అంజ గౌడ్, టిడబ్ల్యుఐడిడిఇబి.రాజు, ఆర్అండ్బిఏఇఇ కె.లక్ష్మీనారాయణ, హౌజింగ్ సిఎల్టిసి సిరాజ్, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.




## ఖమ్మం టౌన్




## గాయత్రి పరివార్ వారిచే గాయత్రి హోమం

ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:
ఇల్లందుక్రాస్ రోడ్ జల ఆంజనేయస్వామి ఆలయంలో లోక కళ్యాణం కోసం, సనాతన ధర్మం రక్షణ కోసం 24 హోమగుండాలు 96 మంది దంపతులతో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో గాయత్రి



పరివార్ వారిచే గాయంత్రి హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హోమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బొడ్డు కృష్ణ, కోశాధికారి పసుమర్తి రవి, నగర అధ్యక్ష టీవి రాజు, కార్యదర్శి సామినేని శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు కొనకంచి నాగమణి,పరిషత్ కార్యకర్తలు గాయత్రి పరివార్ కార్యకర్తలు, తిరుమల తిరుపతి ధర్మ రక్ష ప్రతినిధులు, జల ఆంజనేయు ఆలయ కమిటి, వివేకానంద ఇన్స్టిట్యూట్ సభ్యులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధుల,భక్త బృందాలు పాల్గొన్నారు.

## నర్తనోత్సవంలో చిరంజీవి మాన్వి

### కూచిపూడి నృత్యంతో భక్తులను మంత్ర ముగ్ధులను చేసిన వేళ

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:
ప్రస్తుత పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఉన్న కాలంలోనూ ఖమ్మం జిల్లాకు చెందిన శ్రీరామ హిల్స్ లో నివశిస్తున్న డాక్టర్ జి.వెంకటేశ్వరరావు, డాక్టర్ జి.అనిత రావు కుమార్తె చిరంజీవి మాన్వి కేవలం నాలుగేళ్ల వయస్సులోనే శ్రీలక్ష్మి నారాయణ గురువు గారి వద్ద కూచిపూడి నృత్యం అభ్యసించడం ప్రారంభించింది. ఎన్టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం వేదాద్రి నగరంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ మువ్వా గోపాల కల్చరల్ ఆర్ట్స్ ఆకాడమీ వారు అక్టోబర్ 20న నిర్వహించిన నర్తనోత్సవం సందర్భంగా మాన్వి తన సునిపుణమైన కూచిపూడి నృత్యంతో స్వామి వారి పాదపద్మాలకు అంకితం చేయగా ఆహుతులైన భక్తులను తన నృత్యంతో మంత్ర ముగ్దులను చేసింది.



## మధిరలో గాడి తప్పుతున్న 'యువత'

**- మద్యం మత్తులో వీరంగాలు,దాడులు**

**- గ్రూపులుగా మారిరోడ్లపై వీరంగాలు చేస్తున్న వైనం**

**- పోలీసులు చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు**

**భావితరాలకు దిక్సూచిగా మారాల్సిన యువత నడవడి పక్కదారి పడుతోంది...**
**మారుతున్న సాంకేతిక విజ్ఞానవు పోకడలు వీరిలో భవిష్యత్కు బాటలు వేయకపోగా జులాయిలుగా మారుతున్నారు. కొత్తకొత్త అలవాట్లు ప్రాశ్చాత్యంను పోలేవిధంగా వేషధారణలతో యువత మద్యంకు బానిసలుగా మారి చేస్తున్న వికృత చేష్టలు,ఒకరిపై ఒకరు వర్గాలుగా గ్రూపులుగా మారి చేసుకుంటున్న దాడులు వెరసి పట్టణంలో మరోమారు విషసంస్కృతికి బీజాలు పడుతున్నాయా అన్న సందేహాలు వెలువెత్తుతున్నాయి. గతంలో దశాబ్దాల క్రితం కొనసాగిన రాజకీయ ప్రభాల్యపు జాడలతో వొడచూపిన ఆధిపత్యపు దాడుల సంస్కృతి విధానాల నుండి ప్రస్తుతం శాంతియుతం గా మారిన మధిర ప్రాంతంలో ప్రస్తుతం వెలుగుచూస్తున్న సంఘటనలు గత కాలపు రౌడీయిజాన్ని గుర్తుచేస్తూ ఆందోళపనలు కలిగిస్తున్నాయంటే అతిశయోక్తికాదేమో...**

మధిర,అక్టోబర్20ప్రభాతవార్త
చారిత్రాత్మక విప్లవాల నేపథ్యం తో పాటు రాజకీయ చైతన్యానికి మారుపేరుగా కళలకు కళాకారులకు మేధావులకు పుట్టినిల్లుగా ఉన్న మధిర ప్రాంతంలో భిన్నమైన సంస్కృతికి బీజాలు పడుతున్నాయి. మధ్యంతో పాటు ఇతర మత్తుపదార్థాలకు నెలవుగా మారడమే కాకుండా యువత ఎక్కువగా వీటికి ప్రాధాన్యత నిస్తూ మత్తులో జోగుతుండడం ఇటీవలి ఎక్కువగా కనిపిస్తోంది. ప్రధానంగా మధిర పట్టణంలో పెరిగిన బార్లు,మద్యం దుకాణాలు, వీటికి సమాంతరంగా మారిన బెల్టషాపుల ద్వారా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతుండగా, దీనికి తీసిరాదన్న విధంగా గంజాయి అమ్మకాలు కూడా కొనసాగుతుండడం, ఇవి ప్రత్యేకించి యువతను దృష్టిలో పెట్టుకుని జరుగుతుండడం జగమెరిగిన రహస్యమే. మధిర పట్టణానికి చెందిన పలు ప్రాంతాలకు చెందిన యువకులుతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వారు పెద్దఎత్తున మధిరకు వస్తుండడం మద్యం సేవనాలు చేస్తుండడం జరుగుతున్న క్రమంలో పాతకక్షలు, అనవసర విషయాలపై బార్షాపుల్లో చర్చలు చేయడం తద్వారా ఇరువురు వాగ్వాదానికి దిగడం అదికాస్తా గ్రూపులు,గ్రామాల మద్య తగాదాలుగా మారడం ఇరువర్గాలు విచ్చలవిడిగా రోడ్డుపై కర్రలు, ఇతర మారణాయుధాలుగా అందుబాటులో ఉన్న వాటితో దాడులకు పాల్పడడం వంటి సంఘటనలు పరిపాటిగా మారుతున్నాయి. గతంలో జరిగిన పలు సంఘటనల్లో పలువురు గాయాలపాలుకాగా, రెండురోజుల క్రితం రోడ్డుపై మద్యం మత్తులో యువకులు అంబేద్కర్సెంటర్ ప్రాంతంలో కర్రలతో బాహాబాహీకి దిగడం సుమారు అరగంటపాటు ఈవ్యవహారం జరుగుతున్నా స్థానికులు చూస్తూ ఉండడం తప్ప అడ్డుపోతే తమకేమి జరుగుతుందోనన్న భయం కలిగించేలా పరిస్థితి నెలకొనడం గమనార్హం. ఇదిలా ఉండగా దాడులకు పాల్పడిన వారికి, గాయాలపాలైన వారికీ ఏదో ఒక రాజకీయపక్షాలకు చెందిన నాయకుల అండదండలు ఉంటుండడంతో ఫిర్యాదులు అందినా పోలీసులు మిన్నకుండిపోతున్నారన్న అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ప్రధానంగా కొనసాగుతున్న ఈసంఘటనల్లో పాత్రదారులుగా ఉంటున్న వారంతా యువకులే కావడం గుర్తించాల్సిన అంశం. బారు షాపులే కాకుండా బెల్ట్షాపులు కూడా అడ్డాలుగా మారుతుండగా, ప్రధానంగా యువతకు గంజాయి అందుబాటులో దొరుకుతుండడం వాటికి కొంతమంది యువత బానిసలుగా మారినట్లు సమాచారం. రాజకీయ అవసరాలకు వాడుకుంటున్న కొంతమంది చోటామోటా నాయకులు యువకుల భవిష్యత్పై దృష్టిసారించి మంచి ఆలోచనల దిశగా వారిని నడపాల్సింది మరిచి స్వప్రయోజనాలకు వినియోగించుకుంటూ చెడుఅలవాట్లకు బానిసలుగా మారేందుకు పరోక్షంగా దోహదం చేస్తున్నారన్న ఆరోపనలు కొంతమంది నాయకులపై బహిరంగ విమర్శలు వినవస్తుండడం గమనార్హం. ఇప్పటికైనా పోలీసుయంత్రాంగం ఈఅంశంపై దృష్టిసారించి,యువతకు కౌన్సిలింగ్తో పాటు అవసరమైతే చట్టపరిధిలో చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలి

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 20 : మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ పినపాక నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్ నందు ఆరు కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నాయని అన్నారు. యువతకు మరింత ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సకల్పించిందని అందులో భాగంగానే అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లో అత్యధిక కోర్సులు ప్రవేశపెట్టి ప్రవేశాలు జరుపుతుందన్నారు. మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కోర్సుల్లో మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(ఒక సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్ఫ్యాక్చరింగ్(ఒక సంవత్సరం), ఆర్టీజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్(ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైర్(మెకానికల్- రెండు సంవత్సరాలు), అడ్వాన్స్డ్ సీఎన్సీ మిషనింగ్ టెక్నీషియన్(రెండు సంవత్సరాలు) మెకానికల్ ఎలక్ట్రికల్ వెహికిల్( రెండు సంవత్సరాలు) కోర్సులకు ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న యువత ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు అన్నారు. ఈ ప్రవేశం పొందదలచినవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో నేరుగా మణుగూరు ప్రభుత్వ ఐటీఐకు వచ్చి ప్రవేశం పొందాలన్నారు. ఈ అవకాశం పినపాక నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకుని మీ భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలని ఆయన తెలిపారు.






# జీవో నెం.33 వెంటనే రద్దు చేయాలి

**షెడ్యూల్ ప్రాంతాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం**

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 20 :* రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాల్లోని చట్టాలు, హక్కులు పరిగణలోకి తీసుకోకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో ఆదివాసీలను పట్టించుకోవడం లేదని జీవో నెం.33 వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యక్షులు తాటి వెంకటేశ్వర్లు, సోయం కామరాజులు



అన్నారు. వారు ఆదివారం మణుగూరు మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. తొలుత కొమురం భీం వర్ధంతి పురస్కరించుకుని పూలమాలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.33 తీసుకువచ్చి ఆదివాసీ చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. ఏజెన్సీల్లో పెసా చట్టం, కమిటీలు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా జీవో నెం.33 తీసుకురావడం దారుణం అని దీన్ని నిరసిస్తూ ఆదివాసీ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశంలో ఈసాల సురేష్, వీసీ దొర, బట్టు కనకరాజు, నూప సీతయ్య, తుర్రం రవి, వాగబోయిన శ్రీను, సోలం రమణ, కంగాల ప్రవీన్, మడకం ప్రవీన్, మడి రమేష్, సోలం కుమార్, బాడె రాంబాబు, కుంజా సాయికృష్ణ, గనెబోయిన తరుణ్, రాము, చందా వెంకటేశ్వర్లు, ఇర్ప సుధీర్, ఎస్.నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికసంఘం మండల అధ్యక్షుడిగా పాడిశెట్టి

*అశ్వాపురం,అక్టోబర్20,ప్రభాతవార్త.*



కల్లుగీత కార్మికసంఘం మండల అధ్యక్షుడిగా మల్లెలమడుగు గ్రామానికి చెందిన పాడిశెట్టి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం మల్లెలమడుగులోని శివాలయంలో జిల్లా అధ్యక్షులు అండెం గంగరాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన కల్లుగీత కార్మికసంఘం నాయకుల సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా చలమల్ల కంట్లమయ్య గౌడ్,,ఉపాధ్యక్షుడిగా గంధసిరి ఉప్పలయ్య గౌడ్,కోశాధికారిగా గోపగాని సత్యనారాయణ గౌడ్, సలహాదారుడిగా పాడిశెట్టి ఖాదర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో చలమల్ల రాములు,కొండా వీరయ్య,చలమల్ల ఉప్పలయ్య,పాడిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే మాదిగ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

*అశ్వాపురం,అక్టోబర్20,ప్రభాతవార్త.*



ఈ నెల 26న డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో భద్రాచలంలో నిర్వహించే మాదిగ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఏకసభ్య న్యాయ కమీషన్‌ను స్వాగతిస్తున్నామని,మాదిగల 30యేండ్ల కల నెరవేరే సమయం ఆసన్నమైందని,అందుకు రానరష్ట మాదిగలు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్రప్రభుత్వం కార్యాచరణ తీసుకుంటున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలను మోసం చేశారని ఆరోపిస్తూ మంద కృష్ణమాదిగ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యాచరణ చేపట్టడం బాధాకరమన్నారు .మోడీకి,చంద్రబాబుకు స్నేహితుడిగా మెలిగే మంద కృష్ణ ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై ఎందుకు నోరు మెదపడంలేదని ప్రశ్నించారు. నాయకులు వ్యక్తిగత ప్రయోజనాలకోసం జాతి ప్రయోజనాలను ఫణంగా పెట్టకూడదని హితవు పలికారు.రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే మాదిగ సమ్మేళనాలలో మాదిగ జాతి బిడ్డలు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## బీజేపీ సీనియర్ నాయకులు తెల్లం మృతి బాధాకరం

*అశ్వాపురం,అక్టోబర్20,ప్రభాతవార్త.*



బీజేపీ సీనియర్ నాయకులు తెల్లం కృష్ణమూర్తి మరణం పార్టీకి తీరనిలోటని బీజేపీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం ఆయన రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పోడియం బాలరాజుతో కలసి అమెర్దాలో మృతిచెందిన మృతుని పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి,మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య,సురకంటి లింగారెడ్డి,మండల అధ్యక్షులు కల్లూరి రామారావు,ప్రధాన కకార్యదర్శి సున్నం సారయ్య,కోలా భాస్కర్,ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు,తాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలి

**జిల్లా మాలమహానాడు అధ్యక్షులు పూల రవీందర్**

**మణుగూరులో పాదయాత్ర ప్రచార పోస్టర్ ఆవిష్కరణ**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 20 :*



ఈ నెల 25న భద్రాచలం నుండి మాలల మహా పాదయాత్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఈ పాదయాత్రలో మాలలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా మాలమహానాడు అధ్యక్షులు పూల రవీందర్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండల కేంద్రంలో మాలల మహాపాదయాత్ర ప్రచార పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలోని ప్రతి ఒక్క మాల కుటుంబీకులు అందరూ పాదయాత్రలో భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున ఈ మహాపాదయాత్రకు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మాల మహానాడు మండల అధ్యక్షులు ఎడెల్లి గణపతి, మణుగూరు టౌన్ అధ్యక్షులు భిక్షపతి, ఎం.శ్రీనివాస్, ఎన్.పార్వతి, చిరంజీవి, సంతోష్, వెంకటేశ్, కోటి, మండల మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమల్లెపల్లి-పగిడేరు హైలెవల్ బ్రిడ్జికి నిధులు మంజూరు పట్ల హర్షం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 20 :*



మణుగూరు మండలంలోని కొత్తమల్లెపల్లి – పగిడేరు బ్రిడ్జికి రూ.1.20 కోట్లు నిధులు మంజూరు పట్ల పగిడేరు, కొత్తమల్లెపల్లి, గొల్ల కొత్తూరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు గ్రామాలకు రాకపోకలకు మహర్దశ పట్టనున్నదని, ప్రజల సౌకర్యార్థం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రూ.1.20 లక్షలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావడం అభినందనీయమని అన్నారు. వర్షం వస్తే రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఉండేదని, ప్రజల కష్టాలను తొలగించేందుకు ప్రత్యేకంగా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తీసుకువచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గం కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, ముత్తయ్య, ప్రసాద్, తమ్మిశెట్టి సాం, రాసమల్ల నాగరాజు, బాడిష నాగేష్, గోవర్ధన్, రాజేష్, నర్సింహా, కృష్ణారావు, నర్సింహరావు, శ్రీకాంత్, కిరణ్, రవి, సాయి, ఈసబ్ పాషా, ప్రసాద్, శంకర్, సీతయ్య, బాస్కర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ కోసం భూముల్ని లాక్కున్నారు

**ఆదివాసీలకు అన్యాయం చేశారు**

**జాతీయ ఆదివాసీ అఖిలపక్ష ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు చందా లింగయ్య దొర**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 20 :* భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్(బీటీపీఎస్) కోసం గత ప్రభుత్వం ఆదివాసీల భూములు లాక్కుందని, ఆదివాసీలకు అన్యాయం చేశారని జాతీయ ఆదివాసీ అఖిలపక్ష ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు చందా లింగయ్య దొర అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భూసేకరణ సమయంలో కొంత మంది దళారుల అధికారులతో కుమ్మక్కై



రెవెన్యూ రికార్డులు మార్చుకుని వాటాలు పంచుకుని ఆదివాసీలకు చెందాల్సిన సొమ్ము కాజేశారని అన్నారు. సుమారు రూ.400 కోట్ల కుంభకోణం జరిగినట్లు ఆరోపించారు. ఈ కుంభకోణంలో విఆర్వో నుండి ఆర్డీవో వరకు రెవెన్యూ అధికారులు ఉన్నారని అన్నారు. ఆదివాసీ బాధితులను అప్పటి స్థానిక శాసన సభ్యులు పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటి ప్రభుత్వం సీబీఐ, సీబీసీఐడీ దర్యాప్తు నిర్వహించాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నిర్వాసిత బాధితులతో వెళ్లి కలవనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, మాజీ అధ్యక్షులు వట్టం నారాయణ దొర, రాష్ట్ర గోడ్వాన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ, తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర సలహాదారులు పొడుగు శ్రీనాథ్, ఆదివాసీ రాజకీయ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ అలెం కోటి, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా నర్సింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గెల రామకృష్ణ, కార్యనిర్వహణ కమిటీ కన్వీనర్ మడిశంకర్, భూ నిర్వాసితుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ కుంజా వెంకటరమణ, కో కన్వీనర్ మడి గౌతమి, మాజీ సర్పంచ్ బిడెం నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పూనెం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అట్ల తద్ది పండుగ



కామేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో అట్ల తద్ది పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని పింజరమడుగు, తాళ్లగూడెం తదితరగ్రామాల్లో అట్ల తద్ది పండుగను సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్దలతో మహిళలు జరుపుకున్నారు. అచ్చ తెలుగు పండుగను





ఆడపడుచులు ఆనందంగా జరుపుకోవడం జరిగింది. ఈపండుగలో గుజ్జర్లపూడి శ్రావణి, గుజ్జర్లపూడి ఉమా, నల్లమోతు భాగ్యలక్ష్మీ, యలమద్ది రమాదేవి, దిరిశాల సృజన, డి. కల్పన, నాగమణి, మద్దినేని మంగతాయి, గుజ్జర్లపూడి జ్యోతి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## నూతన ఉపాధ్యాయులకు సన్మానం

### -లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలకు ఉపాధ్యాయ పోస్టులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

చదువుపై దృష్టి పెట్టి చిన్నతనం నుంచి కష్టపడి తల్లిదండ్రులు గురువులు చెప్పిన బాటలో నడుచుకుంటూ ప్రభుత్వ ఉద్యోగం



సాధించాలనే సంకల్పంను ఆ ఇద్దరి విద్యార్థినిల కల నెరవేరింది. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన యువతులు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికై విధుల్లో చేరారు. ఈ సందర్భంగా చదువు పట్ల మక్కువ చూపుతూ చదువులో రాణిస్తూ వారిని ప్రోత్సహించే వ్యక్తుల్లో ప్రథమ వరుసలో ఉండే లక్ష్మీనగరం గ్రామపెద్ద శిరపు వెంకటరమణ, మరికొంతమంది గ్రామపెద్దలు ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన ఇద్దరు యువతులను ఆదివారం శాలువాతో సన్మానించి అభినందించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన రోకళ్ళ సౌందర్య, టీఎస్‌డీఎస్సీ 2024లో ఎస్‌జీటీ తెలుగులో 124వ ర్యాంకు, ఎస్ఏ ఇంగ్లీష్‌లో 14వ ర్యాంకు సాధించి రెండు పోస్టులకు ఎంపికైంది. ఆమె ఎంపికైన రెండు పోస్టుల్లో సెకండ్ గ్రేడ్ టీచర్‌గా పనిచేయుటకు ఎంపిక చేసుకోవడంతో ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికై దుమ్ముగూడెం మండలం దబ్బనూతుల గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టింది. అలాగే లక్ష్మీనగరం గ్రామానికి చెందిన రేవుళ్ల అశ్విని, ఎస్‌జీటీ పోస్టుకు ఎంపికై దుమ్ముగూడెం మండలంలో శ్రీనగర్ కాలనీ పాఠశాలలో ఉపాధ్యాయ బాధ్యతను చేపట్టింది. ఇరువురు యువతులు చిన్నతనం నుంచి కష్టపడి చదువుకుని ఉపాధ్యాయ పోస్టులను పొందడం పై ఆ గ్రామపెద్దలతో పాటు పలువురు వారిని, వారి తల్లిదండ్రులను అభినందిస్తున్నారు. అభినందించిన వారిలో గ్రామస్తులు పంపన శివరాం, జీరి సత్యనారాయణ, నటరాజస్వామి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



కాటారం మండల గుండ్రాత్‌పల్లి గ్రామపంచాయతీలోని కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి ఆదివారం ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ దగ్గర పాలాభిషేకం చేశారు. ప్రజల కోరిక మేరకు గుండ్రాత్‌పల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ వరకు రోడ్డు నిర్మాణం కొరకు రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామ కమిటీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, టెంపుల్ పూజార్లు పాల్గొన్నారు.

## ఇల్లందులో విలేఖరిపై దాడి అమానుషం

### -టీయూడబ్ల్యూజె జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్

మల్హార్‌రావు, అక్టోబర్ 20, ప్రభాతవార్త



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గురువారం రాత్రి విలేఖరి నిట్టా సుదర్శన్‌పై దుండగులు మారణాయుధాలతో దాడి చేయడం అమానుషమని, అట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా టియుడబ్ల్యూజె (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుదర్శన్‌పై దాడిని నిరసిస్తూ, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల తీసుకొచ్చిన పలు చట్టాలను ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అమలు చేయాలని కోరారు.

## జిల్లా ముదిరాజ్ యూత్ కమిటీ ఉపాధ్యక్షునిగా ముద్రవేణి సురేష్



మల్హార్‌రావు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ముద్రవేణి సురేష్‌ను జిల్లా ముదిరాజ్ యూత్ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ముదిరాజ్ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా అధ్యక్షులుగా మారబోయిన ధనంజయ్, ఉపాధ్యక్షులుగా ముద్రవేణి సురేష్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల కేశవులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, మరియు మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్ మరియు ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్

ఇల్లెందు అర్బన్ , అక్టోబర్ 20 ప్రభాతవార్త

రైతులకు ఇచ్చిన రైతు భరోసా హామీని మరచిపోయిన కాంగ్రెస్ పార్టీ విధానాలను నిసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో ఆదివారం ప్రభుత ్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అనంతరం ఆ హామీలను మరచి పోయి ప్రజలను తీవ్రంగా మోసం చేశారన్నారు. సీజన్ దాటిపోయినా రైతు భరోసా అందించకపోగా సా క్షాత్తు ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు ఇవ్వలేమని చెప్పడం ధారుణమన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు, ప్రజలు తగు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, సిలివేరి సత్యనారాయణ, దేవిలాల్, జెకె శ్రీను, బావ్‌సింగ్, శీలం రమేష్, ఎలమద్ది రవి, రేణుక, పరుచూరి వెంకటేశ్వర్లు, రవి, పోషం, వీరస్వామి తదితరులున్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్ఎంపి అఖిల్ ఆహ్మద్



ఇల్లెందు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

వైద్యం చేసి డబ్బులు సంపాదించుకోవడమే కాకుండా తనకున్న దాంట్లో ఇతరులకు కొంత సహాయం చేయాలనే మంచి తనం కొంతమందికి ఉంటుంది. అందులో ఓ ఆర్ఎంపి కూడా తన మానవత్వాన్ని చాటుకుని ఏజెన్సీ ప్రాంతంలో పలువురి మన్ననలు పొందుతున్నాడు. మండలంలోని కొమరారం గ్రామానికి చెందిన మంచ సత్యనారాయణ అనారోగ్యంతో ఇటివల మరణించాడు. దీంతో ఆ కుటుంబం వీధిన పడ్డట్లైంది. సత్యనారాయణ ఇద్దరి కుమార్తెలు చదువుల కోసం తీవ్రఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. స్వంత బంధువులే పట్టించుకోని ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ విషయం తెలుసుకున్న పోచారం గ్రామానికి చెందిన ఆర్ఎంపి అఖిల్ అహ్మద్ చలించిపోయాడు. ఆదివారం సత్యనారాయణ ఇంటికి వెళ్లి ఆయన కూతురు అరణ్య చదువుల కోసం రూ.50,000ల ఆర్థిక సహాయాన్ని అందించాడు. దీంతో ఆ కుటుంబం ఎంతో సంతోషించి కృతజ్ఞతలు తెలిపింది. ఇదే కాకుండా గతంలో అనేక పేద కుటుంబాలకు తనకు తోచిన ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయని స్థానికులు తెలిపారు. పేదవారికి ఉచితంగా వైద్యం చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో పేదవారు చనిపోతే 5వేల నుండి 10వేల వరకు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి కూలికి వచ్చిన వారికి కూడా అనేక సందర్భాల్లో భోజనాలు ఏర్పాటు చేశారని పేర్కొంటున్నారు. కరోనా సమయంలో ఇంటింటి కూరగాయలు అందించారు. ఇలాంటి అనేక ఆర్థిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ఎంపి అఖిల్ ఆహ్మద్ మంచి మనసున్న వ్యక్తిగా పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద ఆదివారం జరిగిన ఆటో ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పాల్వంచ మండలం ఉలవనూరు గ్రామానికిచెందిన పాయం నర్సింహారావు అనే వ్యక్తి ములకపాడు గ్రామం ఆటో నడుపుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆటో అదుపు తప్పి కింద పడింది. దీంతో నర్సింహారావుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 ద్వారా చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిచారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



*నర్సంపేట, అక్టోబర్ 20,ప్రభాతవార్త*

రైతు భరోసా అందించకుండా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని నర్సంపేట పట్టణ బిఆర్ఎసఖ్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం రైతు భరోసాను ఎగబెట్టడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే, వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబందుకు రాంరాం చెబుతున్నారన్న కేసిఆర్ మాట రేవంత్‌రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందన్నారు. కేసిఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు. మేము రూ.15వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడన్నారు. మీరు చెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ.7500 ఇచ్చేందుకు పైసలు లేవా పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశారన్నారు. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, గందె రజిత, చంద్రమౌళి, మార్కెట్ మాజీ డైరెక్టర్ పెరుమాండ్ల ప్రభాకర్‌రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, గ్రంధాలయ మాజీ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, పట్టణ ప్రచార కార్యదర్శి మేడిద శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో** :ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావి వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి పాలకులు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీలతో పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పోడు రైతులకు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు కూడా కౌలు రైతులను గుర్తించలేదన్నారు. రైతు కూలీలకు 12వేలు ఇస్తామని చెప్పిన పాలకులు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లిస్తామని చెప్పినా ఇంత వరకు కూడా ఇవ్వలేదన్నారు. అనంతరం పాలకుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ధర్నాతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. పోలీసుల చొరవతో వాహనాలను పంపించారు. వ్యక్తిగత పూచిపైన వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో పిండి కుమారస్వామి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండెకారి రంగారావు, విద్యాసాగర్, తోటకూరి రాజు, మేర్గు రాంబాబు, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, తోటకూరి శ్రీనివాస్, ఊరటి మైపాల్‌రెడ్డి, బొమ్మగాని వెంకటేశ్వర్లు, శంకేషి కమలాకర్, మోర్తాల రాజు, తోటకూరి ఐలయ్య, కట్టయ్య, మోడెం రాజమౌళి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....** :ఖానాపురం మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్యలు మాట్లాడుతూ అకాల వర్షాలతో పత్తి, మిర్చి, వరి పంటలు దెబ్బతిని రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో రైతులకు అండగా నిలబడాల్సిన ప్రభుత్వం వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే అని వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కాస ప్రవీణ్‌కుమార్, బూసబోయిన రమఅశోక్, పద్మావతి, వెంకన్న, గుగులోతు సుమన్, జాటోతు అశోక్, మాజీ ఎంపిటిసి షేక్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో.....:** రైతులకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధానాలకు నిరసనగా నెక్కొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టిరు. నెక్కొండ మండల నాయకులు మాట్లాడుతూ రైతు భరోసాపై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి చూపిందని ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికి నేటికి రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. రైతు భరోసా విధి విధానాలతో రైతు బంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు పెట్టుబడి సాయం కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన రైతుల నెత్తిన కాంగ్రెస్ సర్కార్ పిడుగు వేశారని, వానాకాలం పంట సీజన్ పూర్తయ్యాక రైతు భరోసా ఇవ్వడం లేదని తేల్చి చెప్పి రైతన్నల కడుపు కొట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు మాజీ ఎంపిపి మాజీ జడ్పిటిసి మాజీ వైస్ ఎంపిపి సొసైటి చైర్మన్ మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపిటిసిలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల యువ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో.....:**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చకుండా రైతులకు రైతు బంధు పథకాన్ని అమలు చేయకుండా దాటవేస్తుందనే క్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతుల ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలంలోని శనిగరం క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఓడెక్కేదాక ఓడ మల్లన్న అధికారంలోకి రాగానే అదేదో మల్లన్నలా పరిపాలన కొనసాగించడం బాదాకరమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ వ్యవసాయ సాగు ప్రారంభంలోనే రైతు బందు పథకాన్ని ఎకరాకు మొదటి విడుత 5వేలు యాసంగి సమయంలో మరో 5వేలు ఎఆంటి ఆంక్షలు లేకుండా రైతుల ఖాతాల్లో పంట సాయం కోసం ఆర్థిక సాయం అందించారని దానిని ఎక్కిరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తుతం అన్నదాతల జీవితాలతో ఆడుకుంటూ రుణమాఫీలో కొర్రీలు పెట్టి ఇటు రైతు బందు అన్నదాతలకు అందకుండా చేశారని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి రైతులకు వ్యతిరేకంగా ప్రకటించిన విషయాన్ని వెనక్కి తీసుకోవడంతో పాటు బేషరతుగా అన్నదాతలకు క్షమాపన చెప్పిరైతు బందు 15వేలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేని పక్షంలో అన్నదాతలకు అండగా ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ రాస్తారోకోతో జాతీయ రహదారిపై వాహనాలు స్థంబించిపోయాయి. విషయం తెలుసుకున్న గ్రామీణ సిఐ సాయిరమణ ధర్నా వద్దకు చేరుకొని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడి శాంతింప చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్లస్టర్ ఇంచార్జిలు మాజీ ప్రజాప్రతినిధులు ఆయా గ్రామా పార్టీ అధ్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షునిగా నరేష్

*నల్లబెల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

మండలంలోని లెంకాలపల్లి గ్రామ గౌడ కుల సంఘం అధ్యక్షునిగా మోటపోతుల నరేష్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం గౌడ కుల సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షునిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా మాజీ ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా గడ్డమీది రత్నాకర్‌గౌడ్, కోశాధికారిగా గడ్డమీది సాంబయ్య, కార్యవర్గ సభ్యులుగా బాబు, పొన్నం మొగిళి, ఏరుకొండ రాములు, కత్తి



తిరుపతి, గన్నెబోయిన రాజులతో పాటు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# అశ్వారావుపేట వార్త



**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఎల్ఓసి చెక్కు అందజేసిన జూపల్లి



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కృషితో మంజూరి కాబడిన ఎల్ఓసి చెక్కును నియోజకవర్గ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఆదివారం అందజేయడం జరిగింది. మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీకి చెందిన సింహాద్రి హర్షసాయిరామ్ తండ్రి వెంకటేశ్వరావు కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్న నేపధ్యంలో వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరైన రూ.2.10లక్షల చెక్కును ఎమ్మెల్యే జారె ఆదేశాల మేరకు ఆదివారం జూపల్లి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా యువకుడి మృతి

*గార్ల, అక్టోబర్20 ప్రభాతవార్త:*



యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన విషాద సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి సీతంపేట గ్రామానికి చెందిన యువకుడు గుమ్మడి మహేష్(32) మండల ఎంపిడిఓ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం తెల్లవారు జామున అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సైలు ఎన్.జీనత్‌కుమార్, తిరుపతిలు పోలీస్‌సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగితెలుసుకున్నారు. మృతుడి ఒంటిపై, నోటిపై గాయాలు ఉండటం అనుమానాస్పదంగా ఉందంటు మృతుడి సహోదరుడు గుమ్మడి రాజు ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు ధర్యాప్తు చేపట్టారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*గార్ల, అక్టోబర్20 ప్రభాతవార్త:*

మండల కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో ఆదివారం స్థానిక నెహ్రుసెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం నిర్వహించారు. సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజిఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్,లు పాల్గొని మండల కాంగ్రెస్‌పార్టి నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఇటివల ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షాలకు సిఎం రేవంత్‌రెడ్డి మండలంలో పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు 10వేల రూపాయలను రైతు అకౌంట్‌లో జమచేసి ఆదుకున్నారన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడు నష్టపరిహ్వారం చేల్లించి ఆదుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇదేమాదిరిగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతుల గోడుపట్టించుకోవడం, రుణాలు మాఫి చేయడం, ధాన్యంనకు గిట్టుబాటు ధర చెల్లించడం, రైతును రాజును చేయడం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఆద్వర్యంలోనే సాధ్యం చేయడం జరుగుతుందని పెర్కోన్నారు. రైతులు తీసుకున్న 2లక్షల వరకు రుణాలు మాఫియే కాక పంటనష్టం పరిహారం, రానున్న రోజుల్లో రైతులందరికి రైతుబంధు అందించి ఆర్థికంగా ఆదుకోనున్నదన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టి నాయకులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, షంషాద్‌బేగం, కొనతం సత్యనారాయణరెడ్డి, కట్టాశ్రీనివాస్, హతిరాంనాయక్, మన్నేపల్లి వెంకయ్య, బాదావత్‌రవి, చాంద్‌మల్, దీకొండరాము, కడియం వెంకన్న, కామునిశ్రీనివాస్, మాన్సింగ్ నాయకులు, తదితరులున్నారు.

## అడ్వాన్స్ టెక్నాలజీసెంటర్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

*జనగామ టౌన్, అక్టోబరు 20 ప్రభాతవార్త :*

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పదవ తరగతి పాసైన గిరిజన బాలురు, బాలికలు ఐటీఐ ఏటూరునాగారంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో అడ్వాన్స్ టెక్నాలజీసెంటర్‌లో ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నట్లు ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో కోర్సు వివరాలు ఇలా ఉన్నాయి.. పదవ తరగతి అర్హతతో ఒక సంవత్సరం కాలపరిమితితో మ్యాన్ పాక్చారింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషిన్‌లో 40సీట్లు ఉండగా, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యాన్ పాక్చరింగ్ టెక్నీషియన్‌లో 40సీట్లు, ఆర్టిజన్ యుజింగ్ అడ్వాన్స్ టూల్స్‌లో 20సీట్లు ఉన్నాయన్నారు. అదేవిధంగా రెండు సంవత్సరాల కాలపరిమితితో బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్)లో 24సీట్లు, అడ్వాన్సు సీ.యన్.సీ., మిషనింగ్ టెక్నీషియన్ లో 24సీట్లు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్స్‌లో 24సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం టాటా కంపెనీలో ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని, ఆసక్తి గల ఉమ్మడి వరంగల్ జిల్లా పరిదిలోని పదవ తరగతి పాసైన గిరిజన బాలురు, బాలికలు ఈనెల 23వ తేదీ ఉదయం 9గంటలకు తమ 10వ తరగతి మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, టీసీ తోపాటు ఆధార్ ప్రతులతో గిరిజన భవన్ హన్మకొండలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తెలియచేశారు.

## గిరిజన పట్టభద్రులకు ఉచిత శిక్షణ

*జనగామ టౌన్, అక్టోబరు 20 ప్రభాతవార్త :*




గిరిజన సంక్షేమశాఖ ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో గిరిజన పట్టభద్రులకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించినట్లు డీటీడీఓ ప్రేమకళ, ఏసీఎంఓ శ్రీరాములు కోరారు. గ్రూప్స్, స్టాఫ్‌సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సి), రైల్వేస్, బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్ కంపెనీస్‌లలో శిక్షణ పొందడానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన పట్టభద్రుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌గురించి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 27చివరి తేదీ అని, స్టడీసర్కిల్.సీసీజీ.జీఓవి. అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. గతంలో శిక్షణ పొందని గిరిజన విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ పాసైన వారు దీనికి అర్హులు అని పేర్కొన్నారు. స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ తేదీ నవంబరు 3, 2024 నాడు ఉంటుందని, మరిన్ని వివరాలకు 8374417424 / 9441003400 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## వార్డుసభ్యుడిని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

*బచ్చన్నపేట, అక్టోబరు 20 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలకేంద్రంలోని వార్డుసభ్యుడు కరుణాకర్‌రెడ్డి ప్రమాదవశాత్తు గాయపడగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆదివారం బచ్చన్నపేట మండలకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి గాయపడి విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకుని అతడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌పదవి బీసీఏ సామాజిక తరగతులకే కేటాయించాలి

*పాలకుర్తి, అక్టోబరు 20 ప్రభాతవార్త :*



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ప్రకారం బీసీ ఏ సామాజిక తరగతులకు కేటాయించాలని ప్రజాసంఘాల జిల్లా నాయకులు ఏదునూరి మదార్ అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మదార్ మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ప్రకారం బీసీ ఏ సామాజిక తరగతులకు కేటాయించకుండా వారిని విస్మరించి నిబంధనలకు విరుద్ధంగా నియమిస్తున్న పాలకమండలి చైర్మన్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకమండలి నియామకం సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, ఇందులో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీ ఏ సామాజిక తరగతులకు కేటాయించారన్నారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేసన్ హక్కులను ఉల్లంఘించి బీసీ డీ వర్గానికి చెందిన వ్యక్తి శివరాజు యాదవ్‌ను ఏవిధంగా చైర్మన్‌గా నియమిస్తారని ఉన్నతాధికారులను ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, సంబంధిత వ్యవసాయశాఖ జిల్లా అధికారి రొటేషన్ పద్ధతిలో బీసీ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి చైర్మన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ను అధికార కాంగ్రెస్ పార్టీ వారు తప్పుడు పద్ధతిలో తుంగలో తొక్కడం చూస్తే బీసీఏ సామాజిక తరగతులను అవమానపరిచే విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి శివరాజ్ యాదవ్ నియామకాన్ని రద్దుచేసి బీసీఏ సామాజిక తరగతులకు చెందిన వారిని చైర్మన్‌గా నియమించాలని డిమాండ్‌చేశారు. ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు ఫిర్యాదుచేస్తామన్నారు. సమావేశంలో మేదరి మహేంద్ర సంగం మండల అధ్యక్షులు రేపాల అశోక్, నాయిబ్రాహ్మణ సంగం మండల అధ్యక్షులు గొల్లపల్లి సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి జంపాల కృష్ణ పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ సొసైటీకి దీపపు కందులను బహూకరించి డా.ఎడ్ల రమేష్



*నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

పట్టణంలోని సంగీత పిల్లల హాస్పిటల్ డా.ఎడ్ల రమేష్ మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ కమిటీ బాధ్యులకు దీపపు కందులను వితరణ చేశారు. మార్కండేయ కాలనీ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. త్వరలో డాక్టర్ ద్వారా నూతనంగా నిర్మించే కాలనీ కార్యాలయానికి సహకరిస్తామని అన్నారు. డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పెండెం శివానంద్, జడల శ్రీనివాస్, బాల్నె సుభాషన, కూరపాటి మాణిక్యరావు, జడల రాహుల్ పాల్గొన్నారు.

## ఆలయం గుట్టపైకి సీసీ రోడ్డు నిర్మాణం

*చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

కోనాపురం గ్రామంలో ఉన్నటువంటి శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానం గుట్టుపైకి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామం మీదుగా వెళ్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు కేపీఆర్ కన్‌స్ట్రక్షన్స్ యజమాని కందుల ప్రభాకర్‌రెడ్డి చేపట్టాడు అలాగే ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మించాలంటూ గ్రామస్తులు ఆయనతో విన్నతవించుకున్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వినాయక మందిరంలో సంకిష్ట చతుర్ధి పూజలు



*వైరా, అక్టోబర్20,ప్రభాతవార్త:*

వైరాలోని వినాయక మందిరంలో సంకిష్ట చతుర్ధి సందర్భంగా స్వామి వారికి పంచామృతములతో పట్టు వస్త్రములతో అభిషేకములు నిర్వహించారు. భక్తుల గోత్రనామాలతో పూజారి రాము పూజలు నిర్వహించారు. సంకిష్ట చతుర్ధి ముఖ్యమైన హిందూ ఉపవాసం క్షీణిస్తున్న చంద్రుని యొక్క నాల్గో రోజున వస్తుంది. ఇది గణేష్‌కు అంకితం చేయబడింది. ఈ పవిత్రమైన రోజున భక్తులు విజయం శ్రేయస్సు,



మార్గదర్శకత్వం కోసం గణేశుడిని ఆరాధిస్తారని ముఖ్యంగా అశ్విన్ మాసంలో కృష్ణపక్షంలో వచ్చే విఘ్నరాజ సంకిష్టి చతుర్ధి ముఖ్యంగా శుభప్రదమైంది, జ్ఞానం అదృష్టం హాని నుండి రక్షణ ఇస్తుందని నమ్ముతారని తెలియజేశారు. అనంతరం భక్తులు గరికతో పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని విఘ్నరాజ కృపకు పాత్రులు అయ్యారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ పుప్పాల అనంతరామయ్య, సెక్రటరీ మాదినేని లక్ష్మణరావు, కోశాధికారి రంగా సత్యనారాయణ స్వామి, దొడ్డా వరప్రసాదరావు, ప్రమీల, నందిగామ సుజాత, నాగుబండి పద్మజ పాల్గొని పూజలు నిర్వహించారు.

## రాములు కుటుంబానికి ఆర్థికసాయం



*దేవరుప్పుల, అక్టోబరు 20 ప్రభాతవార్త :*

నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కొత్తవాడకు చెందిన రాసాల రాములు మరణించగా మండల కాంగ్రెస్‌పార్టీ నాయకుడు తోటకూరి పాండుకృష్ణ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు కాసారపు ధర్మారెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, జక్కుల గంగరాజు, రేగటి సోమన్న, పులిగిల్ల వెంకన్న, తోటకూరి వెంకన్న, రెడ్డిరాజుల యాకన్న, రాసాల కర్రయ్య, సంతోష్, లింగస్వామి పాల్గొన్నారు.

# అనుమానాస్పద మహిళ మృతి కేసును ఛేధించిన పోలీస్‌లు



కల్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని పుల్లయ్యకుంట గ్రామంలో ఈ నెల 15వ తేదీన పుల్లయ్యకుంట చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఈ విషయమై అప్పటి నుంచి ఏసిపి రఘు ఆదేశాల మేరకు కల్లూరు ఎస్సై షాకీర్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో విచారణ చేపట్టి కేసును ఐదు రోజుల్లోనే ఛేధించారు. ఈ సందర్భంగా కల్లూరు ఏసిపి రఘు కల్లూరు ఎస్సై షాకీర్, సహకరించిన సిబ్బందిని అభినందించారు. ఏసిపి వెల్లడించిన వివరాల ప్రకారం... కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన భూక్యా ప్రసాద్ గత 20 ఒవత్సరాల క్రితం పాయ్‌పూర్ గ్రామానికి చెందిన కళ్యాణిని వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో 10 సంవత్సరాల క్రితం కళ్యాణి భర్తను వదిలిపెట్టి వెళ్ళింది. ఒంటరిగా జీవిస్తున్న సమయంలో కరెంట్ పనిచేసుకుని జీవిస్తున్న ప్రసాద్ కొత్తగూడెంకు వెళ్ళగా అక్కడ నరసమ్మను పరిచయం చేసుకుని ఇంటికి తీసుకువచ్చి పెళ్ళి చేసుకుని సహజీవనం చేస్తున్నాడు. సంవత్సరం క్రితం కరెంట్ పని కోసం నెల్లూరు జిల్లా చెల్లాయపాలెం గ్రామానికి వెళ్ళి అక్కడ మహేశ్వరిని వివాహం చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న నరసమ్మ ప్రసాద్‌తో తరచు గొడవపడుతూ మల్లేశ్వరిని వదిలేయమని లేకుంటే గ్రామంలో పెద్దలకు చెప్పి పంచాయితీ పెట్టి, పరువు తీస్తానని బెదిరించింది. అదే విధంగా కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో వారిపై ఫిర్యాదు కూడా చేసింది. దీంతో మల్లేశ్వరి మరియు ప్రసాద్‌లు భయపడి వారిద్దరిని కలిసి ఉండనీయదనే ఉద్దేశంలతో నరసమ్మను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని సెప్టెంబర్ 29వ తేదీన ప్రసాద్, మల్లేశ్వరిలు కల్లూరు వచ్చి నరసమ్మను చంపడానికి అనువైన స్థలాన్ని ముందుగానే ఎంచుకుని మల్లేశ్వరి అట్టి తోటలో నక్కి ఉండి అనంతరం ప్రసాద్ నరసమ్మకు ఫోన్ చేసి కల్లూరుకు రమ్మని చెప్పి ఇకమీదట మనం మంచిగానే ఉందామని నమ్మబలికి లక్ష్మీపురం రోడ్డులోని ఒ మామిడి తోటలో ఆ రోజు సాయంత్రం గం. 6.30 లకు తీసుకుని వెళ్ళి ప్రసాద్ నరసమ్మ కణతలపై గట్టిగా కొట్టడంతో కిందపడిపోగా మల్లేశ్వరి చీరతో నరసమ్మకు ఉరివేసి ఇద్దరు కలిసి చీరను గట్టిగా గుంజి చంపేశారు. అనంతరం నరసమ్మ మృతదేహాన్ని మామిడి తోట పక్కన గల పులుసుకుంటలో పడేశారు. ఈ క్రమంలో ఈ నెల 15వ తేది పుల్లప్పకుంటలో గుర్తు తెలియని మహిళా మృతదేహం గుర్తించి కల్లూరు పోలీస్‌లు కేసు నమోదు చేశారు. ఆ గ్రామంలో కనిపించకుండా పోయిన నరసమ్మ గురించి విచారణ చేయగా భూక్య ప్రసాద్‌ను ఈ విషయమై అతనిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు ఏసిపి రఘు, సీఐ ముత్తు లింగయ్య, ఎస్సై షాకీర్‌లు విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు.



# సత్తుపల్లి వార్త

**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సత్తుపల్లి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామ్‌సింగ్



కల్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

సత్తుపల్లి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కల్లూరు ఫారెస్ట్ డిప్యూటి రేంజ్ ఆఫీసర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన అటవీశాఖ సిబ్బంది అధికారుల ఎన్నికల సందర్భంగా ఈ కమిటీలు గతంలో కొందరు బదిలీ కాగా ఆ ఖాళీ స్థానం కోసం ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా అటవీశాఖలో అనేక పదవులను నిర్వహించి, అటవీశాఖ సిబ్బంది అధికారుల సమస్యల పరిష్కారానికి కొన్ని సంవత్సరాలు బట్టి చేస్తున్న సేవలను బట్టి వారు మరలా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో వారిని అటవీశాఖ అధికారులు, సిబ్బంది వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషిచేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సి, డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**- టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగ మల్లేశ్వరరావు**






తల్లాడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సి, డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగ మల్లేశ్వరరావు కోరారు. తల్లాడ మండల యూటిఎఫ్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ప్రభుత్వాలు డిఏ, పిఆర్‌సి మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, తక్షణమే వాటిని మంజూరు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సంబంధించి ఉపాధ్యాయులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో తమ సంఘం నుండి తిరిగి అలుగుబెల్లి నర్సిరెడ్డిని బరిలో నిలపడం జరిగిందని, ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, కె. శ్రీకాంత్, సుధాకర్, పావయ్య, సైదులు పాల్గొన్నారు.

మండల యూటిఎఫ్ అధ్యక్షుడిగా షేక్ లాల్‌సాహెబ్..

తల్లాడ మండల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడిగా షేక్ లాల్‌సాహెబ్, తాళ్ళూరి శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శిగా ప్రగతికుమారి ఎంపికయ్యారు.

# ఫామాయిల్ సబ్సిడీపై రైతులు ఎదురు చూపులు

## జిల్లాలో 3 వేల మందికి నాలుగేళ్ల నుండి బకాయిలు



సత్తుపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:

ఫామాయిల్ పంటలో వచ్చే దిగుబడులతో పాటు లాభాలు మిగతా పంటలతో పోల్చితే ఈ పంట లాభ సాటిగా ఉంటుం దని గతంలో రాష్ట్ర ప్రభుత్వం, ఆయిల్ ఫెడ్ అధికారులు రైతాంగానికి ప్రోత్సాహం కల్పించడంతో ఈ పంటపై రైతులు మక్కువ చూపారు. ఈ పంట సాగు ప్రారంభంలో రైతులకు ఎరువులను ఉచితంగా నాలుగేళ్లపాటు అందిస్తూ వచ్చింది.

ఫామాయిల్ సాగులో మూడేళ్ల వరకు అంతర్ పంటలు వేసుకొని ఫల సాయం పొందవచ్చని నాడు ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం అందించింది ఫామాయిల్ తోటలు కాపుకు వచ్చేంత వరకు ఉచితంగా ఎరువులు అందించడంతో పాటు ఆయిల్‌ఫెడ్ అధికారులు సైతం పామాయిల్ తోటలు పరిశీలించి రైతులకు కావాల్సిన సూచనలు, సలహాలు నాడు ఇస్తూ ఉండేవారు. పండించిన ఫామాయిల్ గెలలు, మార్కెటింగ్‌కు రైతులకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఒకటి, దమ్మపేట మండలం అప్పారావుపేటలో ఒక ఫ్యాక్టరీ చొప్పున రెండు ఫ్యాక్టరీలను ప్రభుత్వం నిర్మించడం జరిగింది. ఫామాయిల్ పంటలు సాగు చేసే రైతాంగానికి ప్రభుత్వం సబ్సిడిపై ఎరువులు ఇవ్వడం, దగ్గరలో ఫ్యాక్టరీలో ఏర్పాటు చేయడం నాడు ఫామాయిల్ గెలలకు గిట్టుబాటు ధర కల్పించడంతో ఈ పంట పై రైతాంగం మక్కువ చూపి సాగు చేస్తున్నారు.

**జిల్లాలో 3 వేల మందికి సబ్సిడీ రావాలి :**

ప్రభుత్వం ఫామాయిల్ పంట వేసిన రైతాంగానికి గెలలు కాపుకు వచ్చేంత వరకు నాలుగేళ్ల పాటు ఎకరాకు రూ. 4200 చొప్పున ఇవ్వాల్సిన సబ్సిడి గత నాలుగేళ్ల నుండి విడుదల చేయకపోవడంతో రైతాంగా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది గతంలో ఈ పంట సాగు చేసిన రైతాంగానికి ఆయిల్ ఫెడ్ బకాయిలు లేకుండా సబ్సిడీ అందించేది, 2020-21 నుండి రావాల్సిన సబ్సిడి ఇంత వరకు రైతులకు విడుదల చేయలేదని పేర్కొంటున్నారు. ఆయిల్‌ఫెడ్ అధికారుల లెక్కల ప్రకారం ఖమ్మం జిల్లాలో 2020-21లో 400 మంది రైతులకు, 2021-22 లో 390 మంది రైతులకు, 2022-23లో 1580 మందికి, 2023-24లో 650 చొప్పున రైతులు సాగు చేశారు. ఈ నాలుగేళ్లలో ఖమ్మం జిల్లాలో 3 వేల మంది రైతులు దాదాపు 2 వేల ఎకరాలకు పైగా సాగు చేసిన పంటలకు సుమారు 1 కోటిరూపాయలు సబ్సిడి రావాల్సి ఉంది. పైన తెలిపిన రైతాంగానికి ఎకరాకు రూ. 4200 చొప్పు వరుసగా నాలుగేళ్ల పాటు ఇవ్వాల్సిన సబ్సిడి డబ్బులు ఇంత వరకు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుంది.

**ఆయిల్‌ఫెడ్ అధికారి బాలకృష్ణ వివరణ :**

ఫామాయిల్ రైతాంగానికి రావాల్సిన సబ్సిడి నగదు విషయం గురించి ఆయిల్‌ఫెడ్ డివిజనల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ దృష్టికి ప్రభాతవార్త తీసుకెళ్లగా ఇవ్వాల్సింది వాస్తవమేనని, రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నానమి చెప్పారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపు 3 వేల మంది రైతాంగానికి నాలుగేళ్ల నుండి రావాల్సిన సబ్సిడి గురించి

రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని వాటన్నింటిని ఆన్‌లైన్ చేసి సిద్ధం చేస్తున్నామని, నిధులు విడుదలైన వెంటనే వారి వారి ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుందని బాలకృష్ణ వివరించారు. ఇప్పటికే 2023-24వ సంవత్సరానికి సంబంధించిన రైతుల దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని మిగతా వాటిని కూడా చేస్తున్నామని ఆయన తెలిపారు.

# గాదె సత్యంను పరామర్శించిన మంత్రి తుమ్మల



సత్తుపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:

సత్తుపల్లి మాజీ జెడ్పిటిసి, సీనియర్ రాజకీయ నాయకులు గాదె సత్యం అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను రాష్ట్ర వ్యవసాయ, సహకార గిడ్డంగులశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డులో నివాసం ఉంటున్న గాదె సత్యం స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి ధైర్యంగా ఉండాలని మంత్రి తుమ్మల సూచించారు.

**చీకటి ధర్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల:**



సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్డులో నివాసం ఉంటున్న చీకటి రామారావు తండ్రి ధర్మయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ,సహకార గిడ్డంగులశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ధర్మయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలిపారు. మంత్రి తుమ్మల వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఏఎంసి ఛైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, కొల్లి వెంకటేశ్వర్‌రావు, కిలారి వెంకటేశ్వర్‌రావు, కమల్‌పాషా, మొరిశెట్టి సాంబశివరావు గుప్తా తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# బిఆర్ఎస్ ధర్నా, రాస్తారోకో, ప్రదర్శన



*నేలకొండపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:* వానాకాలం సీజన్‌కు గాను రైతు భరోసా ఇవ్వడం లేదన్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలకు నిరసనగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం నేలకొండపల్లి లోని పొట్టిశ్రీరాములు సెంటర్ నందు బైటాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తొలుత మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి పిఎస్సార్ సెంటర్ వరకు వారు ప్రదర్శన జరిపారు. అనంతరం, పిఎస్సార్ సెంటర్ నందు ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై వారు బైటాయించి ధర్నా, రాస్తారోకో చేసారు. సిఎం డౌన్, డౌన్, రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఇచ్చి తీరాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ

కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, జిల్లా, మండల బిఆర్ఎస్

నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, యాతాకుల భాస్కర్, కుండా శ్రీనివాసరావు, ఎస్‌కే.హుస్సేన్, పగిడిమర్రి అజయ్, కోటి శ్రీనివాసరావు, శాయిని సత్యనారాయణ, వెంకటనారాయణ, చాగంటి మధుసూదనరావు, రేపాల సూరయ్య, మాదాసు

## పాలేరు




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



*చిట్యాల, అక్టోబర్ 20,ప్రభాతవార్త* అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మండలంలోని ఆర్ అండ్ బి నుండి భావు సింగ్‌పల్లి వరకు రూ. 1.06 కోట్లతో నిర్మించుకున్న రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే బావుసింగ్ పల్లి నుండి ముచ్చినిపర్తి వరకు బీటి రోడ్డు మరమత్తుల కోసం రూ. 1.50 కోట్లు, జూకల్ పెట్రోల్ పంపు నుండి బీటి రోడ్డు వరకు రూ. 1.25 కోట్ల నిధులతో చేపట్టనున్న బీటి రోడ్డు మరమ్మత్తుల పనులకు ఆయన లాంచనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ రోడ్ల నిర్మాణం కోసం అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం కోట్లాదినిధులు ఖర్చు చేసి అభివృద్ధి పథకంలో నింపుతుందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుతవం ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి వమ్ము చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని చెప్పారు. తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేపట్టి ఆయకట్టు రైతులను ఆదుకోవడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో భ్రష్టుపట్టిన పాలనకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం సుపరిపాల నను అందిస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, నాయకులు చిలుకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, దెబ్బెట అనిల్, సంతోష్, నరేందర్, పాపిరెడ్డి, రవి, అరకొండ కుమార్, గడ్డం కొమురయ్య, సుదర్శన్, శ్రీనివాస్, జంపయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## - తక్షణమే రైతు భరోసా కింద రూ.15000 ఇవ్వాలి

### బిఆర్ఎస్ ఆందోళన



*ముదిగొండ అక్టోబర్ 20, ప్రభాతవార్త :* కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్ధానంలో భాగంగా రైతులకు ఇస్తానన్న ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా పథకం కింద తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సాయంత్రం ముదిగొండ బస్టాండ్ సెంటర్లో బీఆర్ఎస్ ఆందోళన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా కార్యకర్తలు నినాదాలు చేశారు. రైతు భరోసా పథకంతో పాటు రైతు రుణమాఫీని కూడా తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా మాజీ రైతుబంధు మండల కన్వీనర్ పోట్ల వెంకటప్రసాద్ మాట్లాడుతూ రైతు భరోసాను సబ్ కమిటీ నివేదిక పేరుతో వాయిదా వేయడం సరైనది కాదన్నారు. ఇంకా లక్షలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకట్, మాజీ ఎంపీపీ సామిని హరిప్రసాద్ నాయకులు బంకా మల్లయ్య, పచ్చ సీతారామయ్య, చెరుకుపల్లి భిక్షం, మూల శ్రీను, నాగార్జున, శంకర్, షేక్‌లాల్ సాహెబ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

### -కాటారంలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా రాస్తారోకో



*కాటారం, అక్టోబర్ 20,ప్రభాతవార్త* రైతు భరోసా ఎగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధు ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులకుఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని స్వాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నిరసిస్తూ రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నిరసన తెలిపింది. హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రంతులకు గరిచేస్తూ ఇచ్చిన హామీలను మాయ మాటలతో మరిపిస్తూ పక్కతోవ పట్టిస్తూ హైడ్రామా ఆడుతున్నారన్నారు. కాటారం ముఖ్య కూడలిలో నినాదాలతో, నిరసనలు తెలిపారు. నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఊర వెంకటేశ్వరరావు, మండల లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, మంథని నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పంతకాని సడువలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్, ఆత్కూరి బాలరాజు, తైనేని సతీష్, టౌన్ అధ్యక్షులు ఉప్పు సంతోష్, నిట్టూరు శేఖర్, మహిళా నాయకురాల్లు మమత, మంతెన అర్చన, నాగమణి, గాలి సడవలి, వంగల రాజేంద్ర చారి, జాగిరి మహేష్, తూటి మనోహర్, చింతకాని చక్రి గౌడ్, పొట్ట బానయ్య, మాదాసు ముండి, శేఖర్ రెడ్డి, జాడి శ్రీశైలం, గూడూరు రమేష్,కొండపర్తి రమేష్, మానెం రాజబాబు, పైడాకుల మహేందర్, పున్నం సతీష్, గడిపల్లి రవి, జిమూడ వంశీ, మరియు రైతులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వం గద్దె దిగాలి

### -బిఆర్ఎస్ నాయకుల డిమాండ్



*చిట్యాల, అక్టోబర్ 20,ప్రభాతవార్త* కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని బిఆర్ఎస్ మాజి జెడ్పిటిసి గొర్రె సాగర్, ఆపార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్‌లు ఆరోపించారు. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చి పిలుపుమేరకు ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయకుండా, వేసంగిలో ఇస్తామని చెప్పడం అవివేకమని ఎద్దేవా చేశారు. రైతాంగానికి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వమ్ము చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్రావు, రాజేందర్, మాజీ సర్పంచులు పులి వెంకట్, పుట్టపాక మహేందర్, నాయకులు పిట్ట సురేష్ బాబు, శంకర్ క్రరే అశోక్ రెడ్డి, కుమార్, రమణాచారి, రవీందర్, భద్రయ్య, రాజు, శ్రీదేవి, మల్లక్క, సరోజన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిచర్ల ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురికి నీరు

*మల్హర్‌రావు, అక్టోబర్ 20,ప్రభాతవార్త* మండల కేంద్రమైన తాడిచర్ల ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తున్న పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ప్రధాన రహదారిపై ఇండ్లలో నుంచి వచ్చే డ్రైనేజీ నీరు దర్జాగా ప్రవహిస్తున్న అధికారుల కంటికి మాత్రం కనబడడం లేదు. తాడిచర్ల ప్రధాన కూడలి హనుమాన్ సెంటర్ నుండ మానేరుకు వెళ్లే బీటి రోడ్డుపై పోస్ట్ ఆఫీస్ దగ్గర నుండి మొదలుకొని దుర్వాసనతో కూడిన మురికి నీరు ప్రవహిస్తుంది. రోడ్డుకు ఇరువైవులా నాలాలు ఏర్పాటు చేయవలసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు .రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో చేరి వాహనాలు వెళుతున్నప్పుడు రోడ్డుపై నడుస్తున్న పాదాచారులపై ద్విచక్ర వహనాలపై వెళ్తున్న వారిపై పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛ భారత్ అనే నినాదంతో ముందుకెళ్తున్న ప్రధాన రహదారిపై ఇంత జరుగుతున్న మురుగునీరు రోడ్డుమీదికి రాకుండా కనీసం ఇంకుడు గుంతలు ఏర్పాటు దిశగా ఆలోచించకపోవడం గమనార్థం.

# రైతుబంధు పేరుతో రూ.25వేలకోట్లు దుర్వినియోగం చేశారు

## కెసిఆర్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.7600కోట్ల రైతుబంధు మేమే చెల్లించాము
## బీఆర్ఎస్ ధర్నాలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ఎద్దేవా

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:*
గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో సాగులో లేని భూములకు 25వేల కోట్ల రూపాయలు ఇచ్చిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పాతికవేల కోట్లు ప్రజాధనాన్ని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆయన ఆరోపించారు.గత ప్రభుత్వం ఎగొట్టిన రూ.7600 కోట్లు రైతుబంధు తమ ప్రభుత్వం చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఖమ్మంలో టిఆర్ఎస్ ఆందోళనలకు కౌంటర్ ఇచ్చారు. రైతుబంధు పేరు చెప్పి వ్యవసాయ యాంత్రీకరణ, పంటల భీమా,డ్రిప్ ఇరిగేషన్ పథకాలు అటకెక్కిచారన్నారు. వరి సాగుతో ఉరి అని, సన్నాలు సాగు చేయాలని, మొక్కజొన్న, పత్తి వద్దని రైతాంగంను మీ పాలనలో అయోమయానికి గురి చేశారన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు సబ్సిడి చెల్లించక చేతులెత్తేస్తే ఈ ప్రభుత్వం బకాయిలు చెల్లించిందని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతాంగంను మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగం బీఆర్ఎస్‌పై విశ్వాసం లేకనే కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. రైతులు ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చామన్న కృతజ్ఞతతో దేశంలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల అన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసా పంటలు భీమా వ్యవసాయ యాంత్రీకరణ పథకాలతో రైతు రాజ్యం కాంగ్రెస్ పాలనలో ప్రారంభమైందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో మొదటి పంట కాలంలోనే 27వేల కోట్లు రైతులు సంక్షేమం కోసం ఖర్చుపెట్టామని, సన్నవడ్లకు రూ.500బోనస్‌తో ఎకరాకు అదనంగా 8 నుంచి 10వేలు ఆదాయంతో రైతులు వాళ్ల కాళ్లపైన వారు నిలబడేలా కాంగ్రెస్ పాలన చేసిందన్నారు. బీఆర్ఎస్ ధర్నాలు దయ్యావలు వేదాలు వల్లించినట్లు ఉంది. రైతు సంక్షేమం కోసం బీఆర్ఎస్ రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మకమైన సలహాలు సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. వరంగల్ రైతు డిక్లరేషన్ వాగ్దానం అమల్లో రాజీపడేది లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన సోనియమ్మ జన్మదినం డిసెంబర్ 9 నాటికి పూర్తి స్థాయి రైతురుణమాఫీ చేసి తీరుతామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రైతాంగం యావత్ దేశానికి మార్గదర్శిగా నిలుస్తారని తుమ్మల పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రికి బిజేపి నేత తాండ్ర వినోద్‌రావు వినతి

## ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

*ఖమ్మం/కొత్తగూడెం అక్టోబర్ 20, ప్రభాతవార్త:*
ఉమ్మడి ఖమ్మంజిల్లా అభివృద్ధికి సహకరించాలని బిజేపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్‌రావు ఆదివారం కేంద్ర పర్యటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌కు వినతిపత్రం అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ గ్రామంలో ఉన్న సింగాబుపాలెం చెరువు అభివృద్ధి, ఖమ్మంజిల్లాలోని ఖమ్మం స్తంబాద్రి గుట్ట లక్ష్మీనరసింహాస్వామి టెంపుల్, జమలాపురం వెంకటేశ్వరస్వామి టెంపుల్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మంజిల్లా, ఖమ్మంనగరం నడిబొడ్డున ఉన్నటువంటి స్తంబాద్రి లక్ష్మి నరసింహాస్వామి దేవాలయం అభివృద్ధి కొరకు మధిర అసెంబ్లీ పరిధిలోని ఎర్రుపాలెం మండలంలో జమాలపురం గ్రామంలో ఉన్నటువంటి సుప్రసిద్ధ స్వయంభు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కొరకు అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ గ్రామపంచాయితిలో ఉన్నటువంటి సింగభూపాలెం చెరువుల అభివృద్ధి కొరకు ఆదివారం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ని బిజేపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్‌రావు కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2500 ఎకరాల వ్యవసాయ భూమికి నీటి వసతిని కల్పిస్తూ 1248 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సింగభూపాలెం చెరువును ఇటీవల సందర్శించామని దానిచుట్టూ పచ్చదనం, సుందరమైన ప్రకృతి దృశ్యాలు ఎంతో ఆహ్లాదంగా ఉన్నాయని ఈ చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసినట్లయితే ఆ చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగులకు ఉపాధి హామీ కల్పించినట్లు అవుతుందని ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని, అలాగే ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో, స్వయంభుగా వెలసినటువంటి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ప్రజలు చిన్న తిరుపతిగా పిలుస్తారని ఈ పురాతన దేవాలయం అద్భుతమైన నిర్మాణ శైలి కలిగి ఉండి గొప్ప చరిత్ర కలిగిందని, ఈ ఆలయాన్ని విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయులు పునరుద్ధరించారని దీని ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. స్తంబాద్రి లక్ష్మీనరసింహస్వామిగా ఉద్భవించడానికి ఇక్కడ ప్రజల విశ్వాసమని ఈ మూడు ప్రాంతాలకు అక్కడ త్రాగునీటి సౌకర్యం, సందర్శకులకు పరిశుభ్రమైన విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం వలన, ట్రావెల్ ట్రేడ్ అసోసియేషన్‌లను ఉపయోగించుకోవడం ద్వారా ఆ చుట్టూ ఉన్నటువంటి ప్రజల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చు అని అన్నారు. దానికి కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.



## నూతన దంపతులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:*
సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మిల కుమారుడు భార్గవ్ పెళ్లి చిద్వితసాయితో ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సండ్ర ఆదివారం ఖమ్మం కార్పొరేషన్‌లోని బోనకల్‌రోడ్ నందు ఉన్న శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్‌కు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన దంపతులకు పూలబోకే ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరానికి చెందిన చీకటి అప్పారావు, గిరిజ దంపతుల కుమార్తె దీక్షిత చౌదరి, కాకర్ల సాయి యశ్వంత్‌ల వివాహం ఇటీవల జరుగగా ఆదివారం నాడు ఖమ్మంలో వారి నివాసానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, దిశ కమిటీ మాజీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, వైరా బిఆర్ఎస్ రూరల్ మండలపార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, జవ్వాజి రవి,తాళ్లూరి శ్రీనివాస్ చౌదరి, కొడగంటి ఆంజనేయులు, ఎదునూరి శ్రీను, గొల్లమందల విజయ్, షేక్ సైదా, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి, రేగళ్ల కృష్ణప్రసాద్, సింగవరపు నరేష్, కంచర్ల నాగేశ్వరరావు ఉన్నారు.



## పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తుల సందడి...

### - అమ్మవారిని దర్శించుకొని మొక్కుల చెల్లింపులు

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*
జిల్లాలోని పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారిని



ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. వేలాదిగా భక్తులు తరలి రావడం అమ్మవారి ఆలయం మొత్తం కిక్కిరిసిపోయింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాలు నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారికి పూజలు చేశారు. అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొకునఉకలను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో రజినికుమారి, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఈ నెల 22న దిశ సమావేశం నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

*ఖమ్మం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*
ఈనెల22న మంగళవారం రోజున కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 22న మధ్యాహ్నం3గంటలకు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో దిశ కమిటి చైర్మన్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు, జిల్లా అధికారులు హాజరుకావాల్సిందిగా కోరారు. ఈ సమావేశానికి జెడ్పి ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, జెడ్పి సిఈఓ, డిఆర్‌డిఓ, ఎల్‌డిఎం, పోస్టల్ అధికారులు, జిల్లాలో నిర్దేశిత కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న అందరు అధికారులు జిల్లా నోడల్ అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విప్లవాత్మకమైన మార్పులు వేదిక వైద్యరంగం

### మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ

*రఘునాథపాలెం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*
మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని వైద్య రంగంలో విప్లవాత్మకమైస మార్పులు వస్తున్నాయని మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ పేర్కొన్నారు. మమత ఆసుపత్రిలో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన టిఎస్ ఎపికాన్ సదస్సు ఆదివారంతో ముగిసింది. చివరి రోజు సభకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొత్త రకాల జబ్బులకు అంతే వేగంతో మందులను కనిపెడుతూ పరిష్కారం చూపుతున్నట్లు పేర్కొన్నారు. టిఎస్ ఎపికాన్ సదస్సుకు రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాను ఎంపిక చేసి మమత ఆసుపత్రిలో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ వేదికలో 60 రాష్ట్రాలకు చెందిన పిజి విద్యార్థులు పాల్గొని వైద్యశాస్త్రంలో కొత్త కొత్త మెళకువళను నేర్చుకున్నారు. ఈ సందర్భంగా 60 మంది స్పీకర్స్, ఈసిజి, వెంటిలెటర్స్ వంటి 3 రకాల వెరైటీలపై వర్క్‌షాపులను నిర్వహించారు. వెయ్యి మందికి పైగా పిజి వైద్యులు పాల్గొని తమ పరిశోదనా పత్రాలను సమర్పించారు. స్టేట్ ఫిజిసియాన్ చైర్మన్ కె.రమేష్, ఖమ్మం ప్రముఖ వైద్యులు కన్నెకంటి శివరామకృష్ణ, శ్రీకాంత్, కొల్లు అనుదీప్, పలు జిల్లాల వైద్యులు పాల్గొన్నారు.

